వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 25, డిసెంబర్ 2024 16 పేజీలు


# సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు



కరుణామయుడు, దయామయుడే ఏసుక్రీస్తు

దైవ కుమారుడు, పాపుల రక్షకుడే ఏసుక్రీస్తు

పశువుల పాకలో జన్మించిన ఆయనే క్రీస్తు పూర్వం, క్రీస్తు శకానికి నాంది

ఏసుక్రీస్తు జననం సర్వలోక రక్షణం

14లో..

నెల్లికుదురు,డిసెంబర్ 24, ప్రభాతవార్త: ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రీస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా భావిస్తారు.జీసస్ జన్మించి రెండువేల పైచిలుకు సంవత్సరాలుగా కరుణామయుడుగా, దయామయుడుగా క్రైస్తవులతో ఆరాధనలను అందకుంటున్నారు. క్రీస్తు జన్మించే కాలం నాటికి రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టన్ సీజర్ తన రాజ్యంలో ఎంతమంది జనాభ ఉన్నారో లెక్కించారు.సులభంగా లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవ్వరిగ్రామాలకు వారు వెళ్ళి డిసెంబర్ 25లోగా చేరుకోవాలని ఆజ్ఞాపిస్తాడు.

## సరస్వతి నది పుష్కరాలకు సర్వం సిద్ధం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రివర్యులు శ్రీధర్ బాబు

కాటారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన శై వపుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి కొలువుదీరిన కాళేశ్వరంలో మహాశివరాత్రి, సరస్వతి నది పుష్కరాల నిర్వహణకు కార్యాచరణతో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

16 లో..



# మన్యంలో అభివృద్ధికి అడుగులు





ములుగు జిల్లా, ప్రభాతవార్త: పదేళ్ల విధ్వంసకర పాలనతో మన్నెంలో పల్లె దారులపై పట్టుమని పిరకడు మట్టి పోయని నాటి నేతల ఒంటెద్దు పోకడలతో అభివృద్ధి అందని ద్రాక్షగా ఉన్న అనేక పల్లెలు నేడు మంత్రి సీతక్క చొరవతో పల్లె రోడ్లకు మహర్ధశ పడుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏజెన్సీ ప్రాంతంలో నెలకొన్న అనేక సమస్యలపై రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక దృష్టి పెట్టారు. మారుమూల పల్లెల నుండి మండల కేంద్రాలకు రోడ్లను అనుసంధానం చేస్తూ నూతన రోడ్లకు ప్రణాళికలతో కూడిన పనులను పట్టాలెక్కించారు. ఈ క్రమంలో మంగళవారం జిల్లాలోని కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట మండలాలలో 17 కోట్ల 98 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్లు,నూతన భవన నిర్మాణ పనులకు ఎస్పీ శబరీష్ ఐపిఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.

2 లో..

మంత్రి సీతక్క చొరవతో జిల్లాకి నిధుల వరద

17 కోట్ల 98 లక్షల రూపాయలతో నిధులతో రోడ్ల పనుల శంకుస్థాపనలు

ప్రతి పల్లెలో సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా మంత్రి సీతక్క ప్రణాళికలు

అంతర్గత రహదారులతో పల్లెలకు మహర్దశ అన్న మంత్రి సీతక్క

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

రైతును రాజు చేయడమే రేవంతన్న లక్ష్యం

ఆర్థిక స్వాలంబన దిశగా మహిళలకు పెద్దపీట

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పక్కగా సమాచారం సేకరించాలి

16లో..

- జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, డిసెంబర్24,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో క్షేత్రస్థాయిలో పక్కగా సమాచారం సేకరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు.



## తెలంగాణలో ప్రతీ కార్యకర్త గుండెలో తెలుగుదేశం బతికే ఉంది



2 లో..

డాక్టర్ పొగాకు జయరాం చందర్, తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు

తెలుగుదేశం పార్టీ జెండా తెలంగాణలో ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం

తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం దిశగా కార్యకర్తలు ఏకమవ్వాలని పిలుపు

ఎన్నో క్లిష్ట సమయాల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన పరకాల నియోజకవర్గ ప్రజల సహకారం మరువలేనిది

శాయంపేట, (పరకాల) ప్రభాతవార్త: సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో..

# మన్యంలో అభివృద్ధికి అడుగులు





మొదటి పేజి తురువాయి..

ఈ క్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి పల్లెకు రోడ్డు సౌకర్యం, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల నూతన భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు.ప్రభుత్వ భవనాలు లేనిచోట నూతన పరిజ్ఞానంతో భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలోని (సౌత్ రేంజ్ ) 30 లక్షల నిధులతో నిర్మించిన డిప్యూటీ రేంజ్ అధికారి క్వార్టర్ను మంత్రి సీతక్క ప్రారంభించారు.

**మంత్రి సీతక్క శంకుస్థాపన చేసిన రోడ్ల వివరములు....** కన్నాయిగూడెం మండలంలోని ఆర్ బి రోడ్డు నుండి కొత్తూరు వరకు 120 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణము పనులకు శంకుస్థాపన... ఏటూరునాగారం మండలంలోని పి.డబ్ల్యూ రోడ్డు నుండి రామన్నగూడెం వయా పాప్కాపూర్ వరకు అంచనా విలువ రూ. 250.00 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులను, రాంనగర్ గ్రామంలో అంచనా విలువ రూ 100.00 లక్షల నిధులతో అంతర్గత సైడు డ్రెయిన్ నిర్మాణ పనులను, జడ్.పి. రోడ్డు నుండి రాంనగర్ (కోయగూడెం) వరకు అంచనా విలువ రూ50.00 లక్షలతో రోడ్డు ప్రత్యేక మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన... మంగపేట మండలంలో కేంద్రంలో 36 లక్షల నిధులతో నిర్మించిన ఎఫ్ఆర్ఓ క్వార్టర్ ను రాష్ట్ర మంత్రి సీతక్క ప్రారంభించారు. మంగపేట మండలం ఆర్ బి రోడ్డు నుండి పాత బ్రాహ్మణపల్లి వరకు అంచనా విలువ రూ. 90 లక్షలతో, బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్డు నుండి తిమ్మాపూర్ వయా దోమెడ వరకు అంచనా విలువ రూ 400.00 లక్షలతో, పి.ఆర్. రోడ్డు నుండి నిమ్మగూడెం వరకు అంచనా విలువ రూ. 180.00 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.

**కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ....** కన్నాయిగూడెం మండలం కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని 27 మంది లబ్ధిదారులకు,ఏటూరునాగారం తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని 45 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను..

**రైతును రాజు చేయడమే రేవంతన్న లక్ష్యం...** రాష్ట్రంలోని రైతులను రాజులను చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను మాఫీ చేశారని, రానున్న రోజులలో రైతు బంధు అందించడంతో పాటు భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేయడానికి ప్రభుత్వ నిర్ణయించిందన్నారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలకు పెద్దపీట..** మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో మహిళల కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 52 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగా, మన జిల్లాలో 187 మంది ఉపాధ్యాయులుగా,40 మంది పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదింటి వారికి ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా నేటి ప్రజా ప్రభుత్వం ప్రతి గంటకు మూడు కోట్ల రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని, అయినప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే లక్ష్యంతో సర్వే కొనసాగుతున్నదని,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.కన్నాయిగూడెం మండల కేంద్రంలో లైబ్రరీ సెంటర్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటానని సీతక్క తెలిపారు. సిసిఎఫ్ ప్రభాకర్ రావు ఐఎఫ్ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, పలు శాఖల అధికారులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి

**పర్వతగిరి, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సాంబశివరావు అన్నారు. మంగళవారం పర్వతగిరిలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సమయాపలన గురించి వివరించారు. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్దులు, అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, ఆస్తమా, శ్వాస కోస వ్యాదులు, హార్ట్ ఎటాక్, చర్మ సంబంధిత వ్యాధులు మొదలగు ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుంది కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిలల్లలకు వృద్దులకు షెటర్స్, గ్లౌసులు, దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురికాకుండా ఉండాలని కోరారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాత శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీలు, వ్యాది నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాదులు, అసంక్రమిత వ్యాధులు, నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ప్రయత్నం చేయాలని



తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్వో డా.మోహన్సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.ఉదయ్రాజ్, డిప్యూటి డెమో అనిల్కుమార్, పిహెచ్ఎన్ నిర్మల, ఫార్మసిస్టు రాజేందర్, ఆరోగ్య పర్యవేక్షకురాలు వసంత, ఎన్సీడీ స్టాఫ్ నర్సు కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.

## జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాపు ఏర్పాటుకు ఆర్థికసాయం

**పర్వతగిరి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

మండలంలోని ఏనుగల్లులో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ జేడీ లక్ష్మినారాయణ గ్రామానికి చెందిన మాసాని స్రవంతి అనే మహిళకు నూతనంగా కిరాణం షాపు ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మంగళవారం షాపును ఆయన ప్రారంభించారు.



## తెలంగాణలో ప్రతీ కార్యకర్త గుండెలో తెలుగుదేశం బతికే ఉంది

మొదటి పేజి తురువాయి..

ఒక వెలుగు వెలిగిన తెలుగుదేశం పార్టీ రెండు రాష్ట్రాలుగా చీలిన తర్వాత నూతన ఆవిర్భావ తెలంగాణ రాష్ట్రంలో గడచిన పదేళ్ల కాలంలో నాయకత్వలేమితో,తెలుగుదేశం పార్టీ రోజు రోజుకి తన ప్రభావం కోల్పోయింది.తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి ప్రజాకర్షక లీడర్లు లేకుండా, కింది స్థాయిలో తెలుగుదేశం జెండాను తమ గుండెల్లో పెట్టుకున్న కార్యకర్తలు ఎందరో ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవడానికి తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొగాకు జయరామ్ చందర్ పార్లమెంటరీ నియోజకవర్గాల పర్యటన చేపట్టారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ తెలుగుదేశం తెలుగు యువత సారధ్యంలో 13 పార్లమెంటరీ నియోజకవర్గాల పర్యటన పూర్తిచేసుకుని 14వ పార్లమెంటరీ నియోజకవర్గమైన వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం,సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పరకాల నియోజకవర్గం,పరకాల పట్టణంలోని ఆదర్శనగర్ వేదికగా నిలిచింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొగాకు జయరాం చందర్ ముఖ్యఅతిథిగా వచ్చారు.అమరధామంలో తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుసిప రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గంధం.శాంతి కుమార్ గౌడ్ తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దుబాసి.సహదేవ్, చిదురాల.రామన్న, సాంబరాజు,కృష్ణ,నిరంజన్,బోయిని.రాజశేఖర్, పరకాల నియోజకవర్గ స్థాయి, వరంగల్ పార్లమెంటరీ స్థాయి నాయకులు, మహిళా నాయకులు,మహిళా కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పొగాకు జయరామ్ చందర్ సభను ఉద్దేశిస్తూ ప్రసంగిస్తూ... పరకాల నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక ప్రత్యేకత ఉందని, ఎన్నో క్లిష్ట సమయాల్లో,ఎన్నో ఒడిదుడుకుల్లో తెలుగుదేశం పార్టీకి పరకాల నియోజకవర్గ ప్రజలు అండగా ఉన్నారన్నారు.పలు పార్టీలతో పొత్తులలో భాగంగా స్థానికేతర నాయకులకి టికెట్లు కేటాయించిన తెలుగుదేశం పార్టీ మీద గౌరవంతో అభ్యర్థిని నిలబెట్టి గెలిపించి తెలుగుదేశం సత్తా చాటిన ఘనత పరకాల నియోజకవర్గం ప్రజలకి ఉందన్నారు.అందుకే వరంగల్ పార్లమెంటరీ పార్టీ విస్తృతస్థాయి సమావేశం పరకాల గడ్డమీద నిర్వహించాలని కృత నిశ్చయంతో ఇక్కడికి రావడం జరిగిందన్నారు.ప్రతి కార్యకర్త గుండెలో తెలుగుదేశం పార్టీ ఇంకా బ్రతికే ఉందని ఈసారి తెలుగుదేశం పార్టీ జెండా తెలంగాణలో ఎగరడం ఖాయం అని,తెలంగాణ గడ్డమీద మొదటి జెండా పరకాల అడ్డా మీద రెపరెపలాడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలంగాణలో రాబోయే జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధమవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీని ఉపయోగించుకొని తెలంగాణలో రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగి ఎన్నో రకాల ఉన్నత పదవులు చేపట్టి.. సమాజంలో ఒక గుర్తింపు తెచ్చిన తెలుగుదేశం పార్టీనే లేకుండా చేస్తామని ఈనాడు ప్రగల్బాలు పలుకుతున్న నేతలందరికీ ఇదే వేదికగా సవాలు విసురుతూ ఈరోజు జరిగిన కార్యక్రమం విజయవంతం జరగడానికి అడుగడుగునా సహకారం అందించి నతెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూన్నామన్నారు.ఇదే రకంగా తెలుగు యువత కార్యకర్తలు అందరూ సమైక్యంగా ముందుకు నడుస్తూ తెలంగాణ గడ్డమీద తెలుగుదేశం జెండాను ఎగరేసి తెలంగాణలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సమైక్య ఆంధ్ర రాష్ట్రంలో చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న సందర్భంలో కార్యకర్తల నుంచి మహిళా నాయకుల నుంచి విశేష స్పందన రావడం జరిగింది.ఈ స్పందన చూస్తుంటే తెలంగాణ గడ్డమీద తెలుగుదేశం జెండా రెపరెపలాడడం ఖాయమని,లెజెండరీ నందమూరి తారకరామారావు ఆశీస్సులతో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ నాయకులు నారా లోకేష్, తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర నాయకులు అధ్యక్షులు పొగాకు జయరాం చందర్ సారధ్యంలో ముందుకు సాగుతామని సంఘటితంగా ప్రతిజ్ఞ చేసి తెలంగాణలో పరకాల గడ్డమీద అమరవీరుల సాక్షిగా తెలుగుదేశం జెండాను రెపరెపలాడిస్తామని టిడబ్ల్యుసిప కార్యనిర్వాహక అధ్యక్షులు పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ శాంతి కుమార్ గౌడ్ తెలిపారు.



# హామీల అమలులో పాలకులు వైఫల్యం

నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన నర్సంపేట ఒంకార్ భవన్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ ఓట్లు సీట్లు అధికారం కోసం అనేక ఆశాజనకమైన హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని అరకొర అమలు చేసి గొప్పగా ప్రచార ఆర్భాటం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. కేంద్ర బీజేపి ప్రభుత్వం ఆదానిలాంటి కార్పొరేట్ శక్తులకు



అనుకూలంగా విధానాల రూపొందిస్తూ హక్కుల కోసం పోరాడే శ్రామికులపై నియంతృత్వంగా నిర్బంధాన్ని ప్రయోగిస్తుండగా రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వ వైఫల్యాలను బూచిగా చూపించి ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాలకతీతంగా ప్రజా పోరాటాలను చేపట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా నాయకులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, నాగెల్లి కొంరయ్య, కనకం సంధ్య, మహమ్మద్ రాజాసాహెబ్, కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం, గటికె జమున, ఐతమ్ నగేష్, ఎగ్గెని మల్లికార్జున్ ఎల్లబోయిన రాజు, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, బత్తిని కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో బంగారు పథకాన్ని సాధించిన కాకతీయ విద్యార్థిని

నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



పట్టణంలోని కాకతీయ గ్రాడ్యుయేట్స్ జూనియర్ కళాశాల ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న కే.సాయి నికిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన కుంగ్‌ఫు కరాటే పోటీల్లో కట్ ఆఫ్ విభాగంలో బంగారు పథకాన్ని సాధించడం అదేవిధగా ఢిల్లీలో జరిగిన 68వ జాతీయ స్థాయి యస్‌జిఎఫ్‌వుష్ క్రీడా విభాగంలో పాల్గొని బహుమతి పొందారు. ఈ సందర్భంగా విద్యార్థినికి కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి, ఏవో వీరారెడ్డి, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలలో నైపుణ్యం చాటాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## రైతులను మోసం చేస్తున్నారంటూ ఫిర్యాదు

చెన్నారావుపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో దళారులు రైతులను మోసం చేస్తున్నారని మాజీ ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. ఈ మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం విక్రయంలో ఒక్కో క్వింటాకు ఆరు కిలోల ధాన్యం దోచుకుంటున్నారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇలా దళారుల చేతికి పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## వెన్నెలక్కను కలిసిన టిఎస్ఎస్‌టీమ్ సభ్యులు

నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త

తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గద్దర్ అన్న బిడ్డ వెన్నెలక్కను వరంగల్ జిల్లా నెల్లుట్ల సుమన్ నర్సంపేట టిఎస్ఎస్‌టీమ్ కళాకారులు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. పీఆర్సీ ఉద్యోగ భద్రత వెహికల్స్ సౌండ్స్ వివిధ సమస్యలపైన మాట్లాడి తెలియజేశారు. యోచన అన్న, తాళ్ల సునిల్, పడిదం రాజేందర్, బరిగెల రవీందర్, గాదెపాక బాబు, జిల్లా కళాకారులు పాల్గొన్నారు.

## వన నర్సరీలో తాటి ఈత గింజలను నాటాలి

దుగ్గొండి, డిసెంబర్ 24, ప్రభాతవార్త

వన నర్సరీలో తాటి ఈత పండ్ల తోటల గింజలను నాటాలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అనుగుణంగా పండ్లను ఎంపిక చేసుకోవాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పనులు కల్పించాలన్నారు. గ్రామాల్లో వలసలు నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. గ్రామాల్లో బీడు భూములను ఎంపిక చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, ఈసీ రాజు, సీఈవోలు సమ్మయ్య, భద్రునాయక్, ఫీల్డ్ అసిస్టెంట్లు బాలునాయక్, సుమలత, రమేష్, నర్సయ్య, జయ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

దుగ్గొండి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహాల సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని మంగళవారం రేకంపల్లి, శివాజీనగర్, దేశాయిపల్లి, తిమ్మంపేట, మహ్మదాపురం, పీజీతండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నా ప్రతి లబ్దిదారుని ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో సమాచారం తీసుకోవాలన్నారు. తప్పులు లేకుండా సమాచారం సేకరించి కంప్యూటర్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం వన నర్సరీలను పరిశీలించారు. వన నర్సరీలో అన్ని రకాల బ్యాగుల్లో అన్ని రకాల గింజలను నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు అశోక్, రజిని, దిలీప్, సతీష్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ జంపాల మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

చెన్నారావుపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



అనారోగ్యంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం నెలకొంది.గ్రామానికి చెందిన చిరుతం సంపత్(43) అనే వ్యక్తి చెన్నారావుపేట నెక్కొండ మండలాల్లో వీఆర్ఓగా పనిచేశారన్నారు.కాగా ప్రభుత్వ వీఆర్ఓ వ్యవస్థను రద్దు చేయడంతో సంపత్ దామెర మండలం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులంలో జూనియర్ అసిస్టెంట్‌గా వెళ్ళాడు అన్నారు.ప్రస్తుతం అక్కడే విధులు నిర్వహిస్తుండగా కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యాడన్నారు.మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా ఆరోగ్యం విషమించి మృతి చెందాడు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

**నాయకుల పరామర్శ....:** కాగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్ ఇంటికి చేరుకొని మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, బొంత శ్రీను, జోరు వీరయ్య, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, మాజీ ఎంపిటీసి దోని కమలమ్మ, నారాయణరెడ్డి, లక్క రాజు, హంస భద్రయ్య, వీరస్వామి, సంపత్, గుంజె రమేష్, కోల విజయ, మాదాసి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు 108 సేవలు

నల్లబెల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త




ఆపత్కాలంలో ప్రజలకు అందుబాటులో ఉండే 108 వాహనం నల్లబెల్లి మండల కేంద్రానికి ఇటీవల మంజూరి కాగా మంగళవారం మండల ప్రజలకు 108 వాహనం అందుబాటులోకి వచ్చింది దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గత నెల నల్లబెల్లి మండలానికి 108 వాహన సేవలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ గతంలో వరంగల్ జిల్లాలో పనిచేసిన జిల్లా కలెక్టర్ గోపి, అప్పటి జిల్లా వైద్యాధికారి వెంకటరమణలకు వినతిపత్రం సమర్పించడంతో ఆ వినతిపత్రాన్ని సెక్రటరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నర్సింహకు అందజేయడంతో ఈ సమస్యపై దృష్టి పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖ మంత్రి ఇటీవల నల్లబెల్లి మండలానికి 108 వాహనాన్ని మంజూరి చేయడం అభినందనీయమని దీనికి సహకరించిన ప్రస్తుత జిల్లా వైద్యాధికారి సాంబశివరావుకు బొట్ల నరేష్‌తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మినిక్రిస్మస్ వేడుకలు

### -కేక్ కట్‌చేసిన నిర్వాహకులు

నల్లబెల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని మంగళవారం పలు గ్రామాల్లో మినిక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించగా పాఠశాల ప్రిన్సిపాల్ మేరి ఉషారాణి, కరస్పాండెంట్ మరియాదాస్ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని ఆయా క్రిస్టియన్ సంఘాలలో ఘనంగా వేడుకలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్లో సమస్యలు సత్వర పరిష్కారం

నెక్కొండ, డిసెంబర్ 24, ప్రభాతవార్త

ఆన్‌లైన్‌లో వినియోగదారుల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని జాతీయ వినియోగదారుల సదస్సులో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ పెరుగుతున్న అవసరాలు అందుబాటులోకి వచ్చిన ఆదునిక టెక్నాలజీ ద్వారా ఆన్లైన్లో వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. మంగళవారం వరంగల్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన వినియోగదారుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీఎస్‌వో కిష్టయ్య ఆధ్వరనయంలో జరిగిన సదస్సులో సివిల్ సప్లేస్ డీఎం సంధ్యారాణి, డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్, కన్స్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కారనయదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

# కాటారం వార్త

# శాంతి మార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ**

**మంత్రివర్యులు శ్రీధర్ బాబు**

**క్రిస్మస్ వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు**

*కాటారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు ఏసుక్రీస్తు అని, అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. స్థానిక కాటారం బీఎల్ ఎం గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీ, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవ సోదరులు మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, సోదరీమణులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## లక్ష్మణ్‌రావు మృతి పార్టీకి తీరని నష్టం

**బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధు**

*మల్హర్ రావు, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్నమనేని లక్ష్మణ్‌రావు (60) అనారోగ్య కారణంతో సోమవారం మృతి చెందారు. మంగళవారం జరిగిన వారి అంత్య క్రియలలో మంథని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ పాల్గొని లక్ష్మణ్ రావు పార్థివ దేహానికి పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ పార్టీకి ఎనలేని సేవ చేసిన లక్ష్మణరావు మృతి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దు అని పార్టీ అండగా ఉంటుంది అని భరోసా కల్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు గోనె శ్రీనివాసరావు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మల్క రాజేశ్వరరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విశ్వ దీప్తిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

*మల్హర్ రావు, డిసెంబర్ 24, ప్రభాతవార్త*




మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో గల విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా క్రిస్మస్ కేకు కోసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం కె సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మల్హర్ లో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

*మల్హర్ రావు, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



మండలంలో బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించనున్నారు. ఉదయం మండలం లోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోగల ఆరెవాగు సమీపంలో నూతన ఫర్టిలైజర్ ప్రారంభిస్తారు. అదేవిధంగా మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో లోని నూతన రైస్ మిల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమాలకు మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య కోరారు.

## నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుల పనితీరు భేష్

**మల్టీ జోన్ 2 ఐజి వి. సత్యనారాయణ**

*భూపాలపల్లి క్రైమ్, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



నేరాల నియంత్రణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసుల పనితీరు భేష్ అని మల్టీజోల్ 2 ఐజి వి. సత్యనారాయణ అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం, ఆర్మడ్ రిజర్వు ( ఏఆర్ ) ప్రధాన కార్యాలయం, డీసీఅర్బీ , డీపీవో , బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ మరియు వివిధ విభాగాల పనితీరును ఐజి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అనేది మావోయిస్టు ప్రభావిత ప్రాంతమని, ప్రస్తుతం మావోయిస్టులు తగ్గుముఖం పట్టినప్పటికీ పలిమల మండలం అనేది కీలకమని అన్నారు. జిల్లా సరిహద్దులుగా మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాలు ఉన్నాయని, జిల్లా పోలీసులు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ అమలు బాగుందని ఐజి గారు పేర్కొన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు సవాల్ గా మారాయని అన్నారు. అలాగే ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు అధికారులు,, సిబ్బంది కృషి చేయాలని ఐజి సత్యనారాయణ సూచించారు. భూపాలపల్లి అదనపు ఎస్పీలు బోనాల కిషన్, వేముల శ్రీనివాస్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏవో ఫర్హానా, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య ఆలయాల ఆకస్మిక తనిఖీ

*భూపాలపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలంలోని కొంపల్లి,గొర్లవీడు, వజినపల్లి,నేరేడుపల్లి, గ్రామాల ధూప దీప నైవేద్య ఆలయాలను మంగళవారం జిల్లా ఎండోమెంట్ అధికారి కవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎండో మెంట్ అధికారి కవిత మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకులు నిత్యం అందుబాటులో ఉంటూ ఆలయాల్లో పూజలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య క్రమశిక్షణ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నే సాంబయ్య, జిల్లా సంఘం నాయకులు వంశీకృష్ణ,సిరసనగండ్ల లక్ష్మణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో తాగునీటి కష్టాలు

**మూడు రోజులగా త్రాగునీటి సరఫరా బ్రేక్**

*భూపాలపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త:*

మిషన్ భగీరథ త్రాగునీటికి గత మూడు రోజులుగా మున్సిపాలిటీలోని 30 వార్డులకు నీటి సరఫరా ఆగిపోయింది. వివరాల్లోకి వెళ్తే మూడు రోజుల కింద అర్ధరాత్రి టి ఫైబర్ పనులు కొనసాగిస్తుండగా అండర్ గ్రౌండ్ డీలర్ మెషిన్ తో డ్రిల్ చేస్తూ టీ ఫైబర్ పైపును రహదారి వెంట పంపిస్తున్నారు ఈ క్రమంలో అంబేద్కర్ సెంటర్లో ఉన్న మిషన్ భగీరథ మెయిన్ వాల్ కు డ్రిల్ మిషన్ తగలడంతో మిషన్ భగీరథ పైపు పగిలి నీటి సరఫరకు అంతరాయం కలిగింది. దీంతో మూడు రోజుల నుండి సంబంధిత మున్సిపాలిటీ అధికారులు ఎంత శ్రమించిన పైప్ లైన్ యొక్క పనులు ముందుకు సాగడం లేదు.. దీంతో మున్సిపాలిటీలో మూడు రోజుల నుండి తాగునీటి సరఫరాకు బ్రేక్ పడింది. మున్సిపాలిటీ అధికారులు తాగునీటికి మరో ప్రత్యామ్నాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు..

## కురవిలో క్రిస్మస్ వేడుకలు

*కురవి,డిసెంబర్24,ప్రభాతవార్త:*



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంపిడివో వీరబాబు, మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, బాలగాని శ్రీనివాస్, నారాయణ రాజేంద్రకుమార్, ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, కామిండ్ల వీరన్న, కొర్ని అనిల్, దయ్యాల శ్రీధర్, లక్ష్మణ్‌నాయక్, నాగరాజు, లాలానాయక్, వీరన్న, బాలాజీనాయక్, పాస్టర్లు పాల్గొన్నారు.

## నూతన కరెంటు స్థంబాలను వేయించిన పిసిసి సభ్యులు

*నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త*




నర్సం పేట పట్టణంలోని 19 వార్డు పరిధిలో మంగళవారం నూతన కరెంటు స్థంబాలను పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ వేయించి మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సీనియర్ నాయకుడు కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాట రఘు, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, కీసర రాజీవ్, మహదేవుని రాజ్‌వీర్, గుడికుందుల సదానందం, కొలువుల నాని, కొలువుల స్వామి, అందె రంజిత్, గణపతి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగరానికి హరీష్ రావు ఎందుకు వచ్చాడో చెప్పాలి

### ఎంఎల్. ఏ నాయిని రాజేందర్ రెడ్డి

*డిసెంబర్ 24, ప్రభాతవార్తబాలసముద్రం :*



బాలసముద్రం :స్వామి కార్యం సకార్యం చేసుకునే హరీష్ రావు వరంగల్ ఎందుకొచ్చాడో చెప్పాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుభకార్య నిమిత్తం జిల్లాకు వచ్చి మీడియా అటెన్షన్ తీసుకోవడానికి ప్రయత్నం చేశారు. ఐకానిక్ ల ఉన్న జిల్లా కారాగారాన్ని కులగొట్టింది మీరు కదా.. ప్రగతి భవన్,రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. వరంగల్ దవఖానా ఎందుకు పూర్తి చేయలేక పోయారు. 10 సంవత్సరల్లలో ఏం.జి.ఏ. హాస్పిటల్ వైద్యుల కొరత ఉన్న ఎందుకు భర్తీ చేయలేదు ? జిల్లాలో ఒక గుర్తింపుగా ఉన్న కారాగారం కూలగొట్టి కాలయాపన చేసి పబ్బం గడిపిన మీరు ఈ రోజు నిర్మాణాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం. హాస్పిటల్ నిర్మాణం పేరుతో భూమి పేపర్ పెట్టి 1400 కోట్లు మహారాష్ట్ర బ్యాంకు లోన్ పొంది కమిషన్లు తీసుకున్నది మీరే కాదా ? సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపేముందు మీ పదేళ్లలో వాళ్లను రెగ్యులర్ ఎందుకు చేయలేదు. మీరు ముందు వాళ్లకు క్షమాపణలు చెప్పి సంఘీభావం తెలియజేయండి. ప్రజా ప్రభుత్వం గౌ ముఖ్యమంత్రి గారు ఒక్కటొక్కటిగా అమలు చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే రైతు బంధు అని పక్కదారిలో రైతులను రెచ్చగొడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఓర్వలేక ప్రజలను,సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ప్రజలకు మేలు చేయడం లేదు. వరంగల్ నగరానికి నువ్వు వచ్చిన కారణం ఏంటో ప్రజలకు చెప్పాలి. పది సంవత్సరాలలో మీరు తెలంగాణను సర్వనాశనం చేసినారు ఇప్పటికి మీరు చేసిన అప్పులకు మేము వడ్డీలు కడుతున్నాం. అండర్ డ్రైనేజీ, ఏది మాస్టర్ ప్లాన్ ఏది , ఔటర్ రింగ్ రోడ్, ఏది కాళోజి కళాక్షేత్రం ఎక్కడికి పోయాయి ? మీరు చేసిన అభివృద్ధి ఏది ఏ మొఖం పీతుకొని ప్రెస్ మీటర్ పెట్టినావు ? నువ్వు వచ్చిన పని ఏందో నువ్వు ప్రెస్ మీట్ పెట్టి ఏం మాట్లాడుతున్నావు మీరు మీ ప్రభుత్వం చేసిన పనులకు ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా మీకు మారరా రెచ్చగొట్టే మాటలు మాట్లడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారు. మీ దొంగ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గారి శుభకార్యం కోసం వచ్చి ప్రగల్భాలు పలికిన మాజీ మంత్రి హరీష్ రావు గారికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దీటుగా సమాధానం చెప్పారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి

### ఏవో గంగజమున.నేల పునరుత్పాదక వ్యవసాయ పద్ధతులు ఆచరించాలి. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్.

*శాయంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త :*



మహిళలు స్వాశక్తితో ఎదిగి కుటుంబ పోషణకై చేదోడు వాదోడుగా నిలవాలని వ్యవసాయ అధికారి గంగజమున అన్నారు మంగళవారం రోజున ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సిరిమువ్వ స్వశక్తి మహిళా సంఘం నిర్వాహణలో బయో ఇన్పుట్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాజమున పాల్గొని బయో ఇన్పుట్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడుతూ... మహిళలందరూ వ్యవసాయ రంగంలో పునరుత్పాదక వ్యవసాయ సాగు విధానంలో రసాయనిక ఎరువులు,పురుగు మందులు. తగ్గించే దిశగా ప్రయాణించాలని రాబోయే తరాలకు నాణ్యమైన భూమిని అందించే ఉద్దేశంతో ఈ ప్రజ్వల్ రైతు సంఘం నిర్వాహణలో శాయంపేట మండలంలో ప్రతి గ్రామ గ్రామాన మహిళా సంఘం ఆధ్వర్యంలో బయో ఇన్పుట్ సెంటాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ తెలిపారు దీని గాను ఆరేపల్లి గ్రామంలో ఈ బయో ఇన్పుట్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం రైతులందరూ వాడుతున్నటువంటి విచక్షణ రహిత ఎరువులను, పురుగుమందులను తగ్గించే దిశగా నాణ్యమైన భూమిని అందించే ఉద్దేశంతో ఇలాంటి సంఘాల ముందుకు రావడం ఎంతో అభినందనీయమని తెలియజేస్తూ పునరుత్పాదక వ్యవసాయ పద్ధతులను ఆచరిస్తూ నేల సారాన్ని పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముందుగా తమ తమ క్షేత్రాలలో ఈ సేంద్రియ కార్బనాన్ని వినియోగించి రసాయనిక ఎరువులను పురుగుమందులను తగ్గించేందుకు స్వశక్తి ఆధ్వర్యంలో తయారు చేసినటువంటి సేంద్రియ ఎరువులను వినియోగించుకోవాలని అన్నారు, అదేవిధంగా ఈ సిరిమువ్వ స్వశక్తి మహిళ సంఘాల నిర్వహించేటువంటి బయో ఇన్పుట్ సెంటర్లో అనునిత్యం సహాయ సహకారాలు అందించిన పల్నాటి రాంబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం శాయంపేట ప్రొడ్యూసర్ యూనిట్ మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ అక్కల రమేష్ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది మరియు సిరిమువ్వ స్వశక్తి మహిళా సంఘ సభ్యులు ఎడ్డే కవిత, జ్యోతి, అరుణ, విమల, రేణుక, లక్ష్మి, అనిత. గ్రామ బి.సి.ఐ రైతులు శ్రీనివాస్ కొమురయ్య , నాగులగాని వీరన్న, ఎడ్డే నాగేశ్వరరావు, ఎడ్డే రాజేందర్, ఊ కంటి రాజిరెడ్డి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పదవులలో బీసీలను నియమించాలి

### - ఆక్రమణవిశ్వవిద్యాలయాల భూములను హైడ్రాతో కాపాడాలి

### - బీసీ సంక్షేమసంఘం జాతీయఅధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట విశ్వవిద్యాలయంలో బీసీల జనాభా దామాషా ప్రకారం ఛాన్సర్‌తో పాటు ఇతర పదవుల్లో బీసీలను నియమించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోని యెడల అసెంబ్లీ ముట్టడానికి వెనుకాడేది లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. కేయూలోని గెస్ట్‌హౌస్‌లో బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు నియమించిన వైస్ ఛాన్సలర్ పదవుల్లో కేవలం ముగ్గురికి మాత్రమే బీసీలకు అవకాశంకల్పించి తీవ్రఅన్యాయం చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, దాడిమల్లయ్య యాదవ్, అశోక్‌గౌడ్, బోనగానియాదగిరి గౌడ్, ప్రదీప్‌గౌడ్, రీసెర్చ్ స్కాలర్స్ మహబూబ్ పాషా, అభిరామ్, నాగరాజు, పృద్వి, వేణు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగం భారతదేశ విశిష్టతకు ఒకదిక్సూచి

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో ఆశాఖ అధిపతి డా. సంకినేనివెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం భారతరాజ్యాంగం సమకాలీనపరిస్థితులు అనే అంశం మీద పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంగరి భూమయ్య విస్తృత ఉపన్యాసం చేశారు. ఇటీవలకాలంలో ఉన్నతస్థానంలో ఉన్న ప్రజాప్రతినిధులు రాజ్యాంగంమీద పలువిధాలుగా మాట్లాడడం అర్ధరహితమని రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నంచేస్తే ప్రజలు క్షమించే పరిస్థితిలేరని, ఈదేశంలో రాజ్యాంగమే అత్యున్నతమైనదని, నేటికీ ఈ రాజ్యాంగాన్ని పరిస్థితులకు అనుగుణంగా 106సార్లు పార్లమెంట్ చట్టాల ద్వారా సవరించుకున్న లౌకికవాదం సామ్యవాదం గురించి ఇటీవల దేశ సుప్రీంకోర్టు వీటిని మార్చడానికి వీలులేదని ఇవి రాజ్యాంగంలో అంతర్భాగమని చెప్పడం అంటే రాజ్యాంగం భారతదేశ విశిష్టతకు ఒక దిక్సూచి అని సూచించిందన్నారు. ఒకవేళ ఈరాజ్యాంగం వైఫల్యం చెందితే అది రాజ్యాంగ తప్పుకాదని రాజ్యాంగాన్ని అమలు చేసే పాలకులతప్పు అని ఈ మాటలు ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌చెప్పారన్నారు. ఏదేమైనా ఈ ప్రపంచ దేశాలలోనే గొప్పదిగా ఈ రాజ్యాంగం పేరుగాంచిందని భూమయ్య విశ్లేషించారు. కృష్ణ, బిఓఎస్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.వడ్లకొండ సత్యనారాయణ, పడపల్లి నాగరాజు, వివిధ విభాగాలకు చెందిన రీసెర్చ్ స్కాలర్స్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, 40 సబ్సిడీతో విత్తనాల పంపిణీ

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 24 వరంగల్:*



రాయపర్తి మండల కేంద్రంలో రైతు వేదిక నందు రైతు సోదరులు వరి నాటు వేసుకునే రైతులకు వినీళీలీ (జాతీయ ఆహార భద్రత మిషన్)కింద రైతులకు 40 సబ్సిడీతో విత్తన పంపిణీ జరుగుతుంది. సబ్సిడీలో ళివిళి 15 మరియు వెయ్యి పది 25 సీడు ఇస్తున్నారు. కావున రైతులందరూ సబ్సిడీకి విత్తనాలను వినియోగించుకోవాలని, రైతన్నలందరు తక్కువ ధర కి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ తీసుకోవాలని ఇది రైతు పక్ష పాత ప్రభుత్వం అని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు వైస్ చైర్మన్, డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎస్సై జక్కుల పరమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

*శాయంపేట, డిసెంబర్ 24,ప్రభాతవార్త:*



శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ ను పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజె రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ ధైనంపల్లి సుమన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి ఎస్సై ని కలిసి శాలువాతో సత్కరించారు.

## కల్యాణ లక్ష్మినషాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 24 రాయపర్తి*

మండలంలోని రైతు వేదికలో జరిగిన కల్యాణ లక్ష్మీ షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని 45 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 45,00,720 రూ లను పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రశంసించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని, వీటిని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పేదలు, రైతులు, వృద్ధులు మరియు ఇతర వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్దిదారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.



# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**ములుగు మండల శివార్లో జరిగిన హత్యను చేదించిన ములుగు పోలీసులు**



**.ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త,** ప్రస్తుత ఫ్యాషన్ ప్రపంచంలో సమాజంలోని కొందరు వింత పోకడలతో, వికృతి చేష్టలతో సాంప్రదాయాలకు, అనుబంధాల మధ్య బంధాలను చెరిపివేస్తూ సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తిస్తు న్నారు. కట్టుకున్న భర్తను సైతం తన పడక సుఖం కోసం ప్రియుడితో అంతం అందించిన ఈ కథ సమాజాన్ని ముక్కున వేలెసుకునేలా చేసింది..విషయం పూర్వపరాల్లోకి వెళితే ఈ 22 డిసెంబర్ 2024 రోజున మధ్యాహ్నం సమయంలో ములుగు మండలం బండారుపల్లి రోడ్డులో గల ఓ ఖాళీ స్థలంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి హత్యకి గురైన సంఘటన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది.ఈ విషయం తెలిసి ఘటన స్థలానికి చేరుకున్న ములుగు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వరరావు మృతుడు ఒర్సు శ్రీను(37)గా గుర్తించారు. మృతుడి తల్లి ఒర్సు లక్ష్మి ఫిర్యాదు మేరకు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఈ హత్యకు సంబంధించిన కేసు చిక్కుముడి ఇవ్వటానికి పలుకోణల్లో విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ శబరిష్. పి ఐపీఎస్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి ములుగు ఎన్.రవీందర్ నేతృత్వంలో సీఐ పసర, ఎస్ హెచ్ ఓ ములుగు, వారి సిబ్బంది తో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవడం కోసం విచారణ వేగవంతం చేశారు. ధర్యాప్తులో భాగంగా ములుగు సీసీటీవీ కమాండ్ కంట్రోల్ ద్వారా నిందితులు ఉపయోగించిన వాహనాలను గుర్తించి వాటి ద్వారా నిందితుల కదలికల సమాచారం సమాచారం సేకరించి వారి కదలికల్ని అనుక్షణం గమనించుకుంటూ విచారణ చేపట్టారు. ఈ రోజు (24.12.2024) ఉదయం 9 గంటలకు హత్య చేసిన నలుగురు నిందితులను ములుగు గట్టమ్మ గుడి దగ్గరలో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి వారు హత్యకు ఉపయోగించి నటువంటి ఒక మారుతి అస్టా తిశి36తిబీ5900 కారును, గిళీ03గితి1506 ఆటోను 5 మొబైల్ ఫోన్లను స్వాదీనం స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాల ప్రకారం హత్య గావించబడిన వ్యక్తి పేరు ఒర్సు శ్రీను(37 )కులం: వడ్డెర, వృత్తి డ్రైవర్, హనుమకొండ నివాసి, స్వస్థలం: గోదావరిఖని, మృతుడి భార్య పేరు ఒర్సు స్వప్న(33) గుర్తించారు.. హత్య కావించబడ్డ మృతుడు ఒర్సు శ్రీను భార్య బుర్ర సంతోష్ అనే వ్యక్తితో గత కొంతకాలం నుండి అక్రమ సంబంధం పెట్టుకొని వారి అక్రమ సంబంధానికి అడ్డుగా ఉంటున్నాడని, తాగుడుకు బానిసై తరచు తనని వేధింపులకు గురిం చేస్తున్నాడానే నేపంతో మృతుని భార్య, తన ప్రియుడైన బుర్ర సంతోష్ లతో కలిసి ముందస్తు వేసుకొన్న పథకం ప్రకారం, మృతుని భార్య బుర్ర సంతోష్ కు డబ్బులు 30,000 రూపాయలు ఇచ్చి అతని స్నేహితుడైన ఆకుల అనిల్, అతని స్నేహితుడు బెల్లంకొండ చంద్ర మోహన్ ల సహాయంతో మృతుని భార్య స్వప్న మృతుణ్ణి మేడారం వెళ్లి దర్శనం చేసికుందాం అని వారి పధకం ప్రకారం 21డిసెంబర్ 2024 రోజు రాత్రి 8:00 గంటలకు హనుమకొండ నుండి మృతుడు, అతని భార్య, అనిల్, చంద్రమోహన్ లు ఆటోలో, మృతిని భార్యతో అక్రమ సంబంధం పెట్టుకొన్న బుర్ర సంతోష్ ఆటో వెనక కారులో బయలు దేరినారు. సుమారు రాత్రి 11:30 గంటలకు ములుగు చేరుకొని మృతునికి మద్యం త్రాగించి, మృతునితో గొడవపడి, పెద్ద బండ రాయితో తల పై కొట్టి చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాత అక్కడి నుండి పారిపోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. నిందితులు అయిన ఎ1) ఒర్సు స్వప్న(33), ఎ2) బుర్ర సంతోష్(29),ఇద్దరు మడిపల్లి గ్రామం, హసన్ పర్తి మండలం, ఎ3) ఆకుల అనిల్(32), ఎ4) బెల్లంకొండ చంద్రమోహన్ (34), ఇద్దరు కంటాత్మకూర్ గ్రామం, నడికుడ మండలంలకు చెందిన వారిని ములుగు కోర్ట్ కి రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగినది. కేసు నమోదైన 24 గంటలలోనే నిందితులను గుర్తించి వారిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్ దర్యాప్తు అధికారులు అయిన జి.రవీందర్, సీఐ పస్రా, ములుగు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర రావు,ములుగు రెండవ ఎస్సై పిలక్షమ రెడ్డి,ఇతర దర్యాప్తు సిబ్బందిని అభినందించడం జరిగింది.

## తెలంగాణకే బ్లాక్ బెర్రీ తలమానికం

**ఇక్కడ అన్నీ ప్రకృత్తి సిద్ద మైనవె ఉంటాయి**
**ఆహల్లాదం ఉట్టిపడేలా ఉంటుంది**
**క్రీడలుకూడ ఆడుకోవచ్చును**
**అటవీశాఖ దీనినిఅద్భుతంగ మలచింది**
**మంత్రి సీతక్క, ఎంపి బలం రాం , కలెక్టర్ దివాకర్**



**తాడ్వాయి ప్రభాతవార్త** (డి,24) తెలంగాణ కేతల మానికంగా బ్లాక్ బెర్రీని తయారుచేస్తాం అని మంత్రి సీతక్క ,ఎంపి బలరాంనాయక్ అన్నారు తాడ్వాయి మండలంలోని మొండ్యాలతోగులో ఉన్నటువంటి మంచను అటవీశాఖ రూపొందిన ఈఆహల్లాదకరం తెలంగాణా జిల్లాల్లో ఎక్కడ చూడ లేదన్నారు. పర్టకులను కనువిందుచేసె విదంగాచేయటం ఎంతకృషిఉందోమరి అన్నారు. అంతెకాకుండా బ్లాక్ బెర్రివద్దతాగునీళ్ల సీసాల్లో లభిస్తాయి. ప్లాస్టిక్ కవర్లను వాడవద్దన్నారు. పర్యాటకులు వస్తె రోజంతా విహరించవచ్చని తెలిపారు. తాడ్వాయికి సమీపంలోని మొండ్యాలతోగువద్ద ఉండటంఎంతో అదృష్టమన్నారు. ఉమ్మడివరంగల్ జిబ్లాలో పర్యాటకులను సందర్శించే విదంగా ఎంతో బాగుందన్నారు. ఎంపి బలరాంనాయక్ మాట్లాడుతు ఎజెన్సీ అభివృద్ధిలో ఇప్పుడిప్పుడే అడుగులువేస్తుందన్నారు. అన్నివర్గాలప్రజలు గ్రహించాలని సూచించారు. అటవీశాఖ అధికారులు ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలంలో మొండ్యాలతోగులోబ్లాక్ బెర్రీని కట్టడం పర్యాటకు అందు బాటులో ఉండటం బాగుందన్నారు పర్యాటకులను కనువిందు చేసె విదంగా మంచేను తయరుచేయడం శుభపరినామం అన్నారు ఈకార్యక్రమంలో కలెక్టర్ దివాకర్ టి,ఎస్, కాంగ్రేస్ పార్టీజిల్లాప్రసిడెంట్ పైడాకుల అశోక్ డిపిఆర్ ఓ పారెస్టు అధికారులు డిఎఫ్ ఓ రేంజర్లు సిబ్బంది పోలీసు శాఖ జిల్లాఎస్పీ శబరీష్, డిఎస్ పి రవీందర్, పస్రా సి ఐ, తాడ్వాయి ఎస్సై తదితరులు ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**కళ్ళకు గంతలతో వినూత్న నిరసన**
**163 వ జాతీయ రహదారిపై ర్యాలీ, మానవహారం..**
**సిపిఎం మండలకార్యదర్శి సోమమల్లారెడ్డి..**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమాన పరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని పసర గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పసర చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని ఉల్లంఘించాడని విమర్శించారు. భరతమాత ముద్దుబిడ్డలం అని కల్లబొల్లి మాటలు చెబుతూ పార్లమెంటులో బిజెపి నిజస్వరూపాన్ని బయటపెట్టారని అన్నారు. కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు . బిజెపి పాలనలో నిరుద్యోగం పెరిగిందని ధరలు ఆకాశాన్ని అంటాయని ఆరోపించారు . రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు విద్య ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగం ప్రజలకు అనేక హక్కులు కల్పించిందని హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం మరో పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిలా చిట్టిబాబు జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు నాయకులు ముమ్మడి ఉపేంద్ర చారి ,అంబాల మురళి ,ఎస్ డి అంజద్ జిట్టబోయిన రమేష్, చిన్నపల్లి అశోక్, పురుషోత్తం రెడ్డి. సామ చంద్రారెడ్డి మంచాల కవిత సువర్ణ, రాజేశ్వరి స్వరూప,.బుర్ర శ్రీనివాస్, సూర్యనారాయణ. కొమ్ము రాజు, అరుణ్ , జీవన్. మహేష్. మొగిలి, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఆలయ నిర్మాణ క్షేత్రంలో భూమి పూజ మహోత్సవం

***ములుగు, డిసెంబర్ 24, ప్రభాతవార్త :***

శ్రీశ్రీశ్రీ మద్దిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణ క్షేత్రంలో భూమి పూజ మహోత్సవం వేద పండితుల సమక్షంలో నిర్వహించబడునని ఆలయ నిర్మాణ కమిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వస్తిశ్రీ చాంద్రమానేనా శ్రీ క్రోధి నామ సంవత్సర మార్గశిర శు" ఏకాదశి తేదీ 26 12 20 24 గురువారం ఉదయం 10:30 నిమిషాలకు స్వాతి నక్షత్ర యుక్త సమూహూర్తాన శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణ క్షేత్రంలో భూమి పూజ మహోత్సవం వేద పండితుల సమక్షంలో జరుపబడునని ఇట్టి కార్యక్రమాన్ని శ్రీ బ్రహ్మం గారి ఆలయ క్షేత్రం ఎంపీడీవో ఆఫీస్ కొత్త పోలీస్ స్టేషన్ దగ్గర బండారుపల్లి రోడ్డు నందు నిర్వహించబడునని,భక్త మహాశయులు విశ్వబ్రాహ్మణ బంధుమిత్రులు అందరూ సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసి స్వామివారి కటాక్షములు పొందగలరని బ్రహ్మంగారి ఆలయసేన ములుగు జిల్లా వారు కోరారు.

## డి సి ఆర్ బి నూతన డిఎస్పీగా ఈ కిషోర్ కుమార్ నియామకం

**మర్యాద పూర్వకంగా ఎస్పీ గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన డి ఎస్ పి.**

జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్లోని కీలక కార్య నిర్వాహక విభాగమైన జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డి ఎస్ పి గా ఈ.కిషోర్ కుమార్ బాధ్యతలు చేపట్టడం జరిగినది. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. డి ఎస్ పి గారు మాట్లాడుతూ జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో జిల్లా కార్యకలాపాలను పర్యవేక్షించడం, జిల్లా నేర గణాంకాలను సేకరించి ప్రాసెస్ చేయడం,నేర సమాచారాన్ని సేకరించడం, విశ్లేషించడం దీని యొక్క బాధ్యత అయినందున జిల్లా ఎస్ పి గారు తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని తెలియచేసారు.

## ఇండ్లను కూల్చుతున్న కాలువ పనులు

**ఇండ్లను కూల్చడం అన్యాయమని లబ్దిదారుల ఆందోళన**
**రోడ్డుకు ఎడమవైపున ప్రారంభైన కాలువపనులు**
**అధికారులు పట్టించు కోవాలని బాదితులు వినతి**



**తాడ్వాయి ప్రభాతవార్త (డిశంబర్ 24)** మండలకేంద్రమైన తాడ్వాయిలో నిర్మిస్తున్న కాలువపనులు ఇండ్లనిర్మాణాలను కూల్చివేసేందుకు రోడ్డు గుమస్తా పాల్పడుతున్నాడని ఇండ్లయజమానులు ఆరోపిస్తున్నారు. ఆరునెలలుగ పత్తా లేకుండా పోయినరోడ్డు గుమస్తాఉన్నట్టుండి వచ్చాడు బస్టాండు నుంచి ఎడమవైపున కాలువనిర్మిస్తున్నామని తెలంగాణాతల్లి విగ్రహందాక కూలగొట్టెఇండ్లకుమంగళవారం ముగ్గు పోసిందని ,గ్రామస్తులు లో,దిబో అంటున్నారు. కాయకష్టంచేసి ఇండ్లు కట్టుకున్నామని, రోడ్డుకు సైడు డ్రైనేజి కాలువ,మంజురి అయిందని, రోడ్డు గుమస్తా వచ్చిఇండ్లయజమానులను బయటకుపిలిచి చెప్పడం ఆశ్యాస్పదంగ ఉందన్నారు. రెండురోజులలో బస్టాండుసమీపంలోకి మట్టి తీయడం వస్తుంది. ఇండ్లనుఖాళీచేసుకొండని చె ప్పివెల్లినాడని బాదితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.బోలెడన్నిడబ్బులు పెట్టి ఇండ్లు నిర్మించు కున్నామన్నారు. ఈవిషయాన్ని రోడ్డుకాంట్రాక్టరుని నిలదీసె_పట్టించుకోకుండా పోయాడని ద్వజమెత్తారు. ఎట్టిపరిస్థితులల్లో ఇండ్లను కూల్చకుండా అడ్డుకుండామని తెలిపారు. అదికారులుపట్టించుకుని దుకాణం దారుల ఇండ్లను కూల్చకుండా మాట్లాడాలని కోరుతున్నారు. నిద్రహరాలు లేకుండా కష్టపడి ఇండ్లను నిర్మించుకున్నామని ఇప్పుడురోడ్డు పనుల కోసం ఇండ్లనుకూలగొడతామని అంటెవేమెలా ఊరుకుంటామని ఆరోపించారు. ఎలాగైనసరె అడ్డుకుంటామని తెలిపారు.

# పాంగోలిన్ ను రక్షించిన అటవీ అధికారులు

నలుగురు వ్యక్తులు అరెస్టు
వన్య ప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు
ఎప్.డి.ఓ రమేష్



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** ఏటూరు నాగారం నార్త్ రేంజ్ అటవీశాఖ మరియు వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ డివిజన్ ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు భూపతిపూర్ కమాన్ పల్లీ పరిసర ప్రాంతాల్లో మూడు రోజుల పాటు విస్తృత తనిఖీలు చేపట్టి నిందితుల నుండి పాంగోలిన్ (అలుగు) ను రక్షించినట్లు ఎఫ్డిఓ రమేష్ మంగళవారం విలేకరుల సమావేశం లో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన నిందితుడు చిదం రవితో పాటు సహచరులు కోరం నాగయ్య, కోరం పెంటయ్య, కోరం కృష్ణమూర్తిని అదుపులోకి తీసుకున్నారని ఆపరేషన్ సమయంలో, అధికారులు లైవ్ ఇండియన్ పాంగోలిన్‌ను రక్షించారని మరియు పాంగోలిన్ స్కేల్స్, గొడ్డలి, కత్తి మరియు వన్యప్రాణులను ప్రాసెస్ చేయడానికి ఉపయోగించే వంట పాత్రలతో సహా ఇతర వస్తువులను స్వాధీనం చేసు కున్నారని తెలిపారు ఏటూరునాగారం వన్యప్రాణి డివిజన్‌లోని ఫారెస్ట్ కంపార్ట్ మెంట్లలో పాంగోలిన్‌లను అక్రమ వన్యప్రాణుల మార్కెట్‌లో విక్రయించాలనే ఉద్దేశ్యంతో వేటాడినట్లు నిందితులు అంగీకరించారు. నేరస్థులు గతంలో మరొక పాంగోలిన్‌ను చంపి తినేవారని, దాని స్కేల్‌లను వ్యాపారం కోసం ఉంచుకున్నారని వెల్లడించారు. భారతీయ పాంగోలిన్ తీవ్రంగా అంతరించిపోతున్నట్లు జాబితా చేయబడింది మరియు అక్రమ వేట మరియు దాని ప్రమాణాలు మరియు మాంసానికి అంతర్జాతీయ బ్లాక్ మార్కెట్‌లో అధిక డిమాండ్ కారణంగా విపరీతమైన ఒత్తిడిని ఎదుర్కొంటుందన్నారు చట్టపరమైన చర్య:అటవీ శాఖ 23.12.2024 నాటి శివిళి నంబర్ 2730/55 కింద కేసు నమోదు చేసింది. నిందితులపై వన్యప్రాణుల రక్షణ చట్టం, 1972 కింద, షెడ్యూల్1 జాతిని వేటాడటం మరియు అక్రమంగా స్వాధీనం చేసుకోవడంతో సహా ఉల్లంఘనలకు పాల్పడ్డారు. వీరిని ములుగులోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారని మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు నిందితులందరినీ 14 రోజుల పాటు పరకాల జైలుకు తరలించారన్నారుప్రజలకు విజ్ఞప్తి:అటవీ శాఖ వన్య ప్రాణులను సంరక్షించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది మరియు ఏదైనా చట్టవిరుద్ధమైన వన్యప్రాణుల కార్యకలాపాలను నివేదించమని పౌరులను కోరింది. భారతీయ పాంగోలిన్లు అటవీ పర్యావరణ వ్యవస్థలను నిర్వహించడంలో కీలకమైనవి మరియు చట్టం ప్రకారం రక్షించబడతాయి. పాంగోలిన్లు చీమలను తినేవి మరియు చెదపురుగుల పుట్టలలో చీమలు, చెదపు రుగులు మరియు ఇతర కీటకాల జనాభా నిర్వహణలో సహాయ పడతాయి. ఈ జంతువులను వేటాడటం లేదా వ్యాపారం చేస్తే తీవ్రమైన జరిమానాలు విధించబడతాయి, 7 సంవత్సరాల జైలు శిక్షతో సహా 1 లక్ష వరకు జరిమానా విధించబడుతుందనిఈ విజయవంతమైన ఆపరేషన్ వన్యప్రాణుల సంరక్షణలో సమాజ సహకారం మరియు అప్రమత్తత యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందని అన్నారు

# టూరిజం హబ్ గా ములుగు జిల్లా

పర్యాటకులను ఆకర్షించే విధంగా బ్లాక్ బెర్రీ దీవి
పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి మంత్రి సీతక్క




**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** పర్యాటకులను ఆకర్షించే విధంగా ములుగు జిల్లాను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసి పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి మండలంలోని మొండ్యాలతోగు సమీపంలోని బ్లాక్ బెర్రీ దీవి నీ తాను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా డిఎఫ్ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సోమవారం రాత్రి సందర్శించానని ఈ బ్లాక్ బెర్రీ దీవిని పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రకృతి సౌందర్యంతో కోటి రూపాయలతో తీర్చిదిద్దుతామని అన్నారు అలాగే ములుగు జిల్లా లోని చారిత్రాత్మక కట్టడాలను పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రచారం చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు ప్రపంచ కట్టడాలైన రామప్ప ఆలయం 800 సంవత్సరాల నాటి ఈ దేవాలయం యునిస్కో గుర్తింపు పొందిదని అభివృద్ధి లో భాగంగా 70 కోట్లతో కాటేజీలను కట్టడాలను నిర్మించి అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు అలాగే లక్నవరం మేడారం మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం గోదావరి బ్రిడ్జి బొగత జలపాతాలు ములుగు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయని అని తెలిపారు త్వరలోనే గిరిజన గుడాల్లో ట్రైబల్ హాట్ లను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు గిరిజన ప్రాంతాల్లోని మారుమూలప్రాంతంలలోని రోడ్లను అభివృద్ధి చేయ నున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఇరుస వడ్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాజీ జెడ్పికో ఆప్షన్ సభ్యురాలు వలియ బీ సలీం జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ ముక్కెర లాలయ్య ఖలీల్ ఖాన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సి ఆర్ టి ల నిరవధిక సమ్మె

సిఆర్టి లను క్రమబద్ధీకరించి కనీస వేతనం అమలు చేయాలి

**ప్రభాతవార్త ఏటూరు నాగారం:** సిఆర్టి లను క్రమబద్ధీకరించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాల గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ నందు నిరవధిక సమ్మె చేపట్టారు ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ చాలీచాలని వేతనాలతో మారు మూల ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారని సిఆర్టి ల కృషి ఫలితంగా గిరిజన విద్యావ్యవస్థ మెరుగుపడిందని వారన్నారు గిరిజనుల విద్యాభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న సి ఆర్ టి లకు కనీస వేతనం అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం స్పందించి గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ ను వెంటనే మినిమం టైం స్కేల్ మరియు ఉద్యోగ భద్రతను కల్పించాలని, సిఆర్టిల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ,ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని ,మహిళా సి ఆర్ టి లకు వేతనంతో కూడిన 180 ఈరోజుల ప్రసూతి సెలవులు వర్తింపజేయాలని, ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సిఆర్టిలకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ,సి ఆర్ టి లకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, 61 సంవత్సరాలు నిండిన సి ఆర్ టిలకు 20 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని, హెల్త్ కార్డు సౌకర్యం అందించాలని ,పిల్లల సంరక్షణ కోసం వేతనంతో కూడిన చైల్డ్ కేర్ లీవ్స్ ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ సోమేశ్వర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోడెం రవీందర్ ములుగు జిల్లా అధ్యక్షులు కొండ రామయ్య ప్రధాన కార్యదర్శి ధరమ్ సోత్ రాజు మహబూబాద్ జిల్లా అధ్యక్షులు దా రవత్ బాలాజీ సి ఆర్ టి లు పాల్గొన్నారు






## నైపుణ్యంతోనే ఉపాధి మంత్రి సీత క్క

ఏటూరునాగారం:ప్రభాతవార్త



మహిళలకు నైపుణ్యంతోనే ఉపాధి లభిస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఎస్‌బీఐ ఆర్ఎస్ఈటీఐ ద్వారా మగ్గం కుట్టుశిక్షణ నేర్చుకున్న 65 మంది మహిళలకు సర్టిఫికెట్లను మంత్రి చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికి పరిమితం కాకుండా వారిలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి ఉపాది పొందాలన్నారు. సాయిబాబా ఆలయం వారు ఉచిత శిక్షణకు సహకరించడం అభినందనీయమన్నారు. ఉచిత శిక్షణలను , ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆలయ ఆద్వర్యంలో మంత్రిని సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ బాస రవి, పరికి కిషోర్‌కుమార్, రజిత, సజన, సరిత, ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ పాల్గొన్నారు. సాయిబాబా ఆలయంలో సర్టిఫికెట్లను అందజేసిన మంత్రి సీతక్క, మహిళలు

## నేడే క్రిస్మస్ అందంగా ముస్తాబైన చర్చీలు

అర్ధరాత్రి నుండే వేడుకలు!!



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవింద రావుపేట మండలంలో మంగళవారం నాడు పసర, చల్వాయి గోవింద రావుపేట, గ్రామాలలో క్రిస్మస్ వేడుకల కోసం ముందస్తుగానే, క్రైస్తవ మంది రాలను విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేసినారు. క్రైస్తవులు అత్యంత ఘనంగా జరుపుకునే పండుగలలో ప్రధానమైన పండుగ క్రిస్మస్ పండుగ. డిసెంబర్ 25వ తేదీ నాడు వచ్చే క్రిస్మస్ వేడుకల కోసం, క్రైస్తవ భక్తులు ఎంతో ఘనంగా జరుపుకోవడానికి ఆత్రుతగా సంతోషంగా ఎదురు చూస్తుంటారు. ప్రపంచంలోనే క్రిస్మస్ వేడుకలు డిసెంబర్ 25వ తారీకు ఎంతో ముఖ్యమైన పర్వదినంగా క్రైస్తవ భక్తులు క్రిస్మస్ వేడుకలు వారి ఆరాధ్య దైవాన్ని ప్రేమతో భక్తిశ్రద్ధలతో కొలుచు కుంటారు. నేడు ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవు లందరూ ఘనంగా జరుపుకుంటున్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్క రించుకొని మన దేశంలోనూ చర్చిలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. చర్చిల నిర్వాహకులు రకరకాల అంతేకాదు చర్చిల ఆవరణలో ఏసుక్రీస్తు జననానికి సంబంధించిన ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రదర్శనలను పెట్టారు. ఈరోజు క్రిస్మస్ సందర్భంగా ఏసుక్రీస్తు బోధనలను మంగళవారం అర్ధరాత్రి నుంచి మొదలవడంతో బిషప్ లు, పాస్టర్లు భక్తులకు దైవ సందేశాన్ని వినిపించి ఉపదేశం చేయనున్నారు.విద్యుత్ దీపాలంకరణలతో చర్చిలను అందంగా అలంకరించారు. క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడానికి ఘనంగా ఏర్పాట్లు చేశారు.

## ములుగు జంగాలపల్లి క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం

*ములుగు, డిసెంబర్24, ప్రభాతవార్త :*



ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ వద్ద,ఇంచర్ల గ్రామానికి చెందిన కాడదాసు రవి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా హనుమకొండ నుండి వస్తున్న కారు వేగంగా ఢీకొంది.ఈ ఘటనలో అతడికి తీవ్ర గాయలు కాగా స్థానికులు గమనించి 108 లో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. రవి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

# గడువులోగా పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

డిసెంబర్ 24, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :
జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం కాకతీయ మేఘ టెక్స్ టైల్ పార్క్ , విమానాశ్రయం ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్డు, నేషనల్ హై వే గ్రీన్ ఫీల్డ్ కారిడార్ పనుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో చేపట్టవలసిన ఉపాధి ఉద్యోగాలు అవకాశాలలో ఈమేరకు మ్యాన్ పవర్ సేకరించారు అనే దానిపైన మాట్లాడుతూ మహిళలతో పాటు పురుషులకు కూడా కుట్టు శిక్షణ ఇవ్వాలని అడిషనల్ డీఆర్డీఓ రేణుకను ఆదేశించడనైనది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమా రాణి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ స్వామి, జిఎం ఇండస్ట్రియల్ సల్మాన్ రాజ్ సంబంధిత మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



# తాసిల్దార్ పై చర్యలు తీసుకోండి

## కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు.

ప్రభాత వార్త ఎల్కతుర్తి
మండలంలోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన జల్లి సారయ్య ఎల్కతుర్తి శివారులో గల నా భూమి ఉండగా ధామెరా శివారు కు సంబంధించిన సర్వేనెంబర్ 716 భూమి యజమాని అయిన డాక్టర్ తిప్పని సుధాకర్ మల్కనూరు నివాసి అయిన నా భూమిలో నుండి భాట ఏర్పాటు చేసుకొని వారి డబ్బు పలుకుబడితో స్వార్థ ప్రయోజనాలతో గుండాలతో బెదిరిస్తూ గుండాయిజం చేస్తూ నాపై కక్ష సాధింపులకు పాల్పడుతూ నాపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి నన్ను జైలుకు పంపించి నన్ను కొట్టించాడు అదే క్రమంలో స్థానిక తహసిల్దార్ తిప్పని సుధాకర్ మాటలు నమ్మి ఎలాంటి సర్వే చెయ్యకుండా నా మాట వినకుండా 1820 జి ఒ ప్రకారం పోవచ్చు రావచ్చని అని నన్ను 2 లక్షల రూపాయలను డిమాండ్ చేశారని అన్నారు అలాగే ఈ జి ఒ ప్రతి ఒక్కరికీ. భాటల విషయములో వర్తింప చేసే విధంగా తహశీల్దార్ ఏర్పాటు చెయ్యాలని స్థానిక తాసిల్దార్ పై జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు ఫిర్యాదు చేసి వారిపై చర్య తీసుకొని నాకు న్యాయం చేయాలని వారు కోరినట్లు మీడియాకు వివరించారు....



# డివిజన్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్.. కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి

డిసెంబర్ 24, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :
క్రిస్మస్ పండుగ సందర్భంగా 22వ డివిజన్ మున్సిపల్ సానిటరీ వర్కర్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ విచ్చేసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం కార్మికులకు డివిజన్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్, సిబ్బంది పాల్గొన్నారు.



# నా మనుమడు నాపై కక్ష పెట్టి మాభూమి రిజిస్టర్ చేసుకున్నాడు....

## నాకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..

ప్రభాత వార్త ఎల్కతుర్తి
మండలములోని ధామెర గ్రామములో సూర. కోమురయ్య తండ్రి ఐలయ్య ఉండగా అతనికి ముగ్గురు కుమారులు ఉండగా ఇద్దరు కుమా రులు మృతి చెందగా రాంపూర్ కు చెందిన చిన్న కుమారుని కొడుకు నాభార్య లక్ష్మి ఇటీవలే మృతి చెందగా నన్ను తరుచుగా నా మనుమడు సూర తిరుపతి కొట్టుచు నా కొడళ్ళు అన్నం పెట్టకుండా ఇబ్బంది పెట్టుచు నన్ను పలుమార్లు నా మనుమడు కొట్టగా ధామెరలో నా కుతూరు దగ్గర ఉన్నట్లు వారు తెలిపారు ధర్మ సాగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేద్దామని వెళ్ళగా పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు అదే క్రమములో ధర్మ సాగర్ పోలీస్ అధికారులను కోరుతూ తిరుపతిని వారి కుటుంబ సభ్యులను పిలిపించి నాకు న్యాయం చేయాలని వృద్ధుడు కొమురయ్య కోరారు



# ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

## వరంగల్ జిల్లా డాక్టర్ సత్య శారద

ప్రభాత వార్త వరంగల్ కలెక్టర్




క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారన్నారు. యేసు క్రీస్తు జన్మించిన శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆమె ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా ఆనందకాంతులు వెల్లివిరియాలని, అన్ని రంగాల్లో జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# గ్రేటర్ వరంగల్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## నగర మేయర్ గుండు సుధారాణి

ప్రభాత వార్త వరంగల్ కలెక్టర్
క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రేటర్ వరంగల్ నగరంలోని క్రైస్తవ సమాజానికి, దేశవిదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణకు చెందిన క్రైస్తవులకు నగర మేయర్ గుండు సుధారాణి క్రిస్మస్ శుభాకాంక్షలు



తెలిపారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే గొప్ప పండుగ అని, క్రీస్తు బోధనలు నాడు,నేడు, ఎల్లప్పుడూ అనుసరణీయం,ఆచరణీయం అని మేయర్ ఒ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రేమ, శాంతి, కరుణ, దయ, త్యాగానికి ఏసుక్రీస్తు ప్రతీక అని ఆమె కొనియాడారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి కూడా క్రిస్టియన్ సంస్థలు విద్యా, వైద్య రంగాలలో అందించిన, అందజేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఆలయ అధికారులు,అర్చకులు ఘన స్వాగతం పలకగా,ఎమ్మెల్యే స్వామి వారికి కోడె కట్టి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యేకి వారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందించి లడ్డు ప్రసాదం అందజేశారు.



# ఘనంగా వీర్ బాల్ దివాస్ 2024 కార్యక్రమంపాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ

డిసెంబర్ 24, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :
దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచనల మేరకు వరంగల్ నగరం 22వ డివిజన్ కొత్తవాడ లోని రైసింగ్ సన్ హై స్కూల్ లో గోవింద్ సింగ్ అధ్యక్షతన వీర్ బాల్ దివాస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీర్ బాల్ దివాస్ రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ వెంకట రమణ చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ జోరవర్ సింగ్ 9 ఏళ్ళ, ఫాతే సింగ్ 6 ఏళ్ళ ప్రయంలో ఆడుకోవాల్సిన వయస్సులో ధర్మం కోసం నిలబడి తాత, తండ్రి స్ఫూర్తి తో వారు పోరాటం లో పాల్గొన్నారు. చిన్న తనంలోనే హిందూ ధర్మం కోసం నిలబడి, ఇస్లాం లోకి మారితే రాజులుగా ప్రకటిస్తారని చెప్పిన వారు దేశం కోసం, సనాతన ధర్మం కోసం వీర మరణం పొందారని 1704 వ సంవత్సరం లో జరిగిన సంఘటనలు గత ప్రభుత్వాలు మరిచిపోయిన నరేంద్ర మోదీ వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలకు చిహ్నంగా వీర్ బాల్ దివాస్ ను అధికారికంగా ప్రకటించారు. ధర్మంపట్ల వారి విధేయత, నమ్మకాన్ని మరియు గొప్పతనాన్ని చాటింపజేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో రైజింగ్ సన్ పాఠశాల కరెస్పాండెన్స్ షణ్ముఖ చారి, కన్వీనర్ వీర్ బాల్ దివాస్ వరంగల్ జిల్లా సర్దార్ గోవింద్ సింగ్, 23వ డివిజన్ అధ్యక్షులు, భాజపా జిల్లా నాయకులు, పలు డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





# వీరభద్రుని బ్రహ్మోత్సవాలపై సమీక్షా సమావేశం.....

### అధికారులు సమన్వయంతో పని చేయాలి

### పూజ వివరాలు పట్టిక ఏర్పాటు చేయాలి

### నకిలీ విఐపి పాసులపై దృష్టిపెట్టండి: జిల్లా కలెక్టర్ ప్రావి ణ్య

*భీమదేవరపల్లి డిసెంబర్ 24 ప్రభాతవార్త:*



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ జాతర పై సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు దేవాదాయ శాఖ అధికారులు ఆలయ ఈవో పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ చుట్టూ ప్రదక్షణ చేసి, ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి పర్వదినాన జరిగే వీరభద్ర జాతర అన్ని శాఖలఅధికారుల సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను సూచించారు. వీరభద్ర జాతరలో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే క్రమంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ముల్కనూర్, ధర్మారం ,వేలేర్, గట్ల నర్సింగాపూర్ దారిలో నుండి వచ్చే భక్తులను సౌకర్యవంతంగాపోలీస్ సిబ్బంది రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని సూచించారు. వీరభద్రుని బ్రహ్మోత్స వాల లో భక్తులకు మంచినీటి సరఫరా, శానిటేషన్ తో పరిశుభ్ర ఏర్పాటు చూడాలని మండల ప్రజా పరిషత్ అధికారులకు తెలిపారు. విద్యుత్, ఫైర్, ప్రమాదాలు జరగకుండా చూడాలని, వైద్య ఆరోగ్య సిబ్బంది భక్తులకు ఆలయ ప్రాంగణంలో అత్యవసర సేవలు అందించాలని జిల్లా అధికారులను కోరారు. బ్రహ్మోత్స వాలకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున బస్సుల సంఖ్య పెంచాలని ఆర్టీసీ అధికారులను విజ్ఞప్తి చేశారు. నకిలీవిఐపి పాసులపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా పూజా వివరాల పట్టిక ప్రదర్శించాలని ఆలయ అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమేష్ రాథోడ్ డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్యఏసిపి తిరుమలరావు సిఐ పులి రమేష్ ఎమ్మార్వో ప్రవీణ్ ఎంపీడీవో వీరేశం ఆలయ ఈవో కిషన్ రావు, దేవాదాయ శాఖ అధికారులుముల్కనూర్ ఎస్సై సాయిబాబు, ఎక్సైజ్, ఫైర్ సిబ్బంది ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## సర్కిల్ సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేయాలి.....

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రానికి మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ ప్రావిణ్య హాజరై మాట్లాడారు అంబేద్కర్ సర్కిల్లో ఉన్న బస్టాండ్ సమీపంలో 1ఖ53 కొట్లు రు కూడా అధికారులు వేచ్చించగా సుందరీ కరణ పై ఆలస్యం జరుగుతున్న విషయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు బ స్టాండ్ సమీపంలో ఉన్న దుకాణం సముదాయాలను తొలగించి త్వరగా పనులను పూర్తిచేయాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు సర్కిల్లో సంబంధించిన రోడ్ మ్యాప్ లను అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో పాటు ప్లానింగ్ అధికారి అజిత్ రెడ్డి డిపో మేనేజర్ ధరమ్ సింగ్ ఎంపీడీవో విజయ్ కుమార్ ఇతర ప్రభుత్వ అధికారులు ఉండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి సంతాజి పాల్గొన్నారు...



## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యయం

*డిసెంబర్ 24, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నేడు అమలు చేసిన ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఇందిరమ్మ రాజ్యం ఇంటింటి సౌభాగ్యం అనే రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ప్రజాపాలనలో నిరుపేదలను గుర్తించి, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా చేసుకొని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ గారు డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ) గార్ల ఆదేశాల మేరకు నేడు డివిజన్ పరిధిలోని బొల్లికుంట లో గ్రామం లో ఇంటింటి సర్వే జరిగింది. ఈ సర్వేలో వార్డ్ ఆఫీసర్ కృష్ణ, డివిజన్ ఆర్. పి లు, కలెక్టర్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏల్లాపురం భరత్, పసునూరి శ్రవణ్ కుమార్, పోచన శ్రీలత శ్రీనివాస్, ఆకారపు రామ రవి , సమన్వయ కమిటీ సభ్యులు అనుముల నర్సింహ రెడ్డి, తాటికాయ క్రిష్టం రాజు, ఆకుల మధు, వాలుగుల రాజు, బొల్లికుంట గ్రామ పార్టీ నాయకులు పసునూరి జాన్ ప్రభాకర్, దొంతి మొరాలి రెడ్డి, పసునూరి ప్రభాకర్, బెజ్జం మోతి లాల్, సిరికొండ సంపత్, స్తంభంపల్లి గ్రామ అధ్యక్షులు దుస్సా కమలాకర్, జిల్లారపు రవి, కాట్రావుల రవి, దుపకుంట గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను బాబు, గాడిపల్లి కాంగ్రెస్ నాయకులు జెల్ల వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.



## ఫామాయిల్ పంట దగ్ధం

*నడికూడ,డిసెంబర్ 24,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శివారులో గోనెల హరిమోహన్ 5 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న ఫామ్ ఆయిల్ తోట దగ్ధం అయింది. ప్రభుత్వ సబ్సిడితో మంజూరయిన ఆయిల్ ఫామ్ తోట రెండు సంవత్సరాలుగా సాగు చేస్తున్నట్టుగా బాదితుడు హరిమోహన్ తెలిపారు. 5 ఎకరాలలో దాదాపు ఇప్పటి వరకు 5 లక్షల వరకు ఖర్చు పెట్టి అందులో 275 మొక్కల దాక నాటినట్టుగా బాదితుడు తెలిపారు. ఆ మొక్కల చుట్టు తగలబడంతో మొక్కలు పనికిరాకుండా పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం సాయంత్రం సమయాన ఆయన భూమికి పక్కన మునాబాకు చేస్తున్న రైతు పొలం కొయ్యకాల్లను తగలబెట్టడంతో ఆ మంటలు ఇటు వ్యాపించాయని దీనికి కారణం ఆ రైతేనని ఆరోపిస్తూ న్యాయం కోసం మునాబా చేస్తున్న రైతుపై పోలీస్టేషన్లో పిర్యాదు చేసినట్టు భాదితుడు తెలిపారు.






## రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహారించాలి

### వార్షిక తనిఖీల్లో మిల్స్ కాలనీ స్టేషన్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*డిసెంబర్ 24, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే రౌడీ షీటర్లపట్ల పోలీసులు కఠినంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా కమిషనర్ స్టేషన్ లోని రిసెప్షన్ సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ , రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదుల పై తీసుకుంటున్న చర్యలు, అంతే కాకుండా కోర్టు లో పెండింగ్ లో ఉన్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టరు జె వెంకటరత్నం ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల పై నిఘా పెట్టాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది బాధితులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించే బాధ్యత స్టేషన్ అధికారులదే అని ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ వెంటరత్నం, ఎస్.ఐలు సురేష్, రవీందర్, శ్రీకాంత్ తోపాటు ఇతర పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లోని క్యాంటీన్‌పై కలెక్టర్‌కు వినతి

జనగామ, డిసెంబరు 24 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా క్యాంటీన్‌లో ఆహారం సరిగా లేదని, నిర్వాహకులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ పవన్‌కళ్యాణ్ పీపుల్స్ కమిటీ జనగామ జిల్లా అధ్యక్షుడు జోగు భాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా పవన్‌కళ్యాణ్ పీపుల్స్ కమిటీ సభునయలతో కలిసి కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన మహిళా క్యాంటీన్‌లో ఆహారం సరిగా లేకపోవడం, నిర్వాహకులు పట్టించుకోకపోవడంలేదని డీఆర్‌డీవో ద్వారా పర్యవేక్షణ జరిపించి మంచిగా ఉండేలా చూడాలని కోరారు. అదేవిధంగా కలెక్టరేట్‌లో ఉన్న కార్పస్‌చెట్లను వెంటనే తొలగించాలని కోరుతూ జనగామ జిల్లా కలెక్టరేట్ వద్ద వినతిపత్రం పట్టుకొని నిరసన తెలియచేసి అనంతరం కలెక్టర్‌కు అందచేసినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన వైష్ణవి

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు 24 ప్రభాతవార్త :



ఈ నెల 26వ తేదినుండి 29వరకు ముంబైలో జరిగే జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌కు చెందిన పొన్న వైష్ణవి పాల్గొననున్నట్లు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వీవీ.రమణ తెలిపారు. పొన్నవైష్ణవి ఖాజీపేటలోని మెలుగా పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందున బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, స్టేషన్‌ఘన్‌పూర్ వాసులు తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

జనగామ టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ పక్కన విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమ్మె కొనసాగుతుంది. మంగళవారం 15వరోజు నిర్వహిస్తున్న సమ్మెకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య సంఘీభావం ప్రకటించారు. విధులు బహిష్కరించి రిలే నిరాహారదీక్షలో కూర్చుని కలెక్టరేట్ ముందు రోడ్లు ఊడ్చి నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని, పేస్కేల్ ఇవ్వాలని లేనియెడల నిరవధిక సమ్మెకు చేస్తామని డిమండ్ చేశారు. చౌడారం ఎస్ఓ డి.రాణి, తాడూరి రమేష్, బైరగోని దయాకర్, గోలి రవీందర్‌రెడ్డితోపాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్‌నాయకులు

దేవరుప్పుల, డిసెంబరు 24 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం మన్‌పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మొలుగూరి రవి ఇటీవల మరణించగా మంగళవారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, దేవరుప్పుల పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ లు వేర్వేరు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామనాయకులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటాం

**- నర్మెట సీఐ అబ్బయ్య**

బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :



శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై పోలీస్‌శాఖ కఠినచర్యలు తీసుకుంటుందని సిఐ అబ్బయ్య హెచ్చరించారు. మంగళవారం మండలకేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2025 న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతూ గత సంవత్సరంకు ముగింపు చెబుతూ చేసే న్యూఇయర్ వేడుకలలో డీజే సౌండ్ పెట్టవద్దని, మద్యం సేవించి రోడ్లపై శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పాల్పడవద్దని, ఒకవేళ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరి వెంట ఎస్ఐ ఎస్కే హమీద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పాలకుర్తి, డిసెంబరు 24 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన 62మంది బాధితులకు మంజూరైన రూ.23.45 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్యచికిత్సలకోసం, అత్యవసర సమయంలో ఆర్థికసాయంకు సీఎం సహాయనిధితో చెక్కులను అందించి ఆదుకుంటున్నారన్నారు. ఆర్థికంగాసైతం ఆదుకుంటున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రతిపేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, కుమారస్వామి, బైరు భార్గవ్, సోమయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మబాల హైస్కూల్ ఘనంగా సెమిక్రిస్మస్ వేడుకలు

బచ్చన్నపేట, డిసెంబరు24 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం మొండికుంట స్టేజ్ వద్ద గల బిషప్ తుమ్మబాల హైస్కూల్లో సెమిక్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో నాటికలతో అలరించారు. ఈకార్యక్రమంలో పూర్వప్రధానోపాధ్యాయుడు, పాస్ట్రల్ డైరెక్టర్ చైర్మెన్ రెవరెంట్ ఫాదర్ తాటికొండ జోసెఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వై బాల, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలరాజును సన్మానించిన జంగిటి విద్యానాథ్

బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి జాయింట్ సెక్రటరీ గుర్రపు బాలరాజును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్య నాథ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, ఆంజనేయులు రాజిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

దేవరుప్పుల, డిసెంబరు24 ప్రభాతవార్త :



గుడుంబా స్థావరాల పై దేవరుప్పుల పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. మంగళవారం దేవరుప్పుల మండలం నల్లకుంట తండాలో గుడుంబా కాస్తున్నారని పక్కా సమాచారంతో దేవరుప్పుల ఎస్సై సృజన్‌కుమార్ సిబ్బందితో కలిసి నల్లకుంట తండావెళ్లి బానోత్ బుజ్జి ఇంట్లో 70లీటర్లు, బానోతు జ్యోతి ఇంటిఆవరణలో నిల్వచేసిన 100లీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసం చేశారు. అనంతరం వారిని ఎక్సైజ్ శాఖకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై సృజన్‌కుమార్ మాట్లాడుతూ ఎవరైనా గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కానిస్టేబుల్స్ మసూద్ యాకేష్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌పై నుంచి జారిపడి వ్యక్తిమృతి


దేవరుప్పుల, డిసెంబరు 24 ప్రభాతవార్త :



ట్రాక్టర్‌పై నుండి జారిపడి ఓవ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన దేవరుప్పుల మండలంలోని రామ రాజుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం ధర్మపురం గ్రామానికి చెందిన బానోత్ రాజు లక్ష్మక్కపల్లి నుండి జీడికల్‌కు ట్రాక్టర్‌లో ఇటుకలు తీసుకెళుతుండగా ట్రాక్టర్ బ్రేకులు సరిగా రాకపోవడంతో డ్రైవర్ వెంకన్న బ్రేకులు సరిచేసుకుంటుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుండి బానోతురాజు జారిపడగా ట్రాక్టర్ అతనిపైనుండి వెళ్లడరో అక్కడికక్కడే మృతి చెందాడు. లక్ష్మణ్‌తండాకు చెందిన బానోత్ సునీత ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు.

## ప్రమాదవశాత్తు జేసీబీ దగ్ధం

బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు జెసిబీ దగ్ధమైన సంఘటన మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాదితుడి ఫిర్యాదు మేరకు మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అరె రవికుమార్ టిఎస్ 27డి 5228నెంబర్ గల జెసిబి ఆదివారం సాయంత్రం డ్రైవర్ రోజుమాదిరిగానే పని పూర్తయిన తర్వాత జెసిబిని పార్కింగ్ చేశాడు. మరుసటిరోజు సోమవారం ఉదయం ఇంటిముందు ఉన్న చల్ల అనిల్‌రెడ్డి ఫోన్‌చేసి నీ జెసిబి నుండి మంటలు వస్తున్నాయని తెలుపగా వెంటనే వచ్చి చూడగా మంటలు ఉండటంతో తాళం తీసి క్యాబిన్‌లో దట్టమైన మంటలు వ్యాప్తి చెందడంతో వెంటనే చల్లా అనిల్ రెడ్డితో కలిసి అతడి భార్య ముగ్గురం కలిసిపోయి మంటలు ఆర్పివేసినట్లు తెలిపారు. అప్పటికే క్యాబిన్ మొత్తం పూర్తిగా దగ్ధమైందని, జెసిబి పూర్తిగా దగ్ధం కావడంతో తన జీవనోపాధి కోల్పోయనని ఆవేదన వ్యక్తంచేశారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మనశ్శాంతి

దేవరుప్పుల, డిసెంబరు 24 ప్రభాతవార్త :

ఆధ్యాత్మిక చింతనతోనే మానవాళికి మనశ్శాంతి కలుగుతుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలో టిఆర్ఎస్‌పార్టీ మండలఅధ్యక్షులు తీగల దయాకర్ అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి భావంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక చింతనలో పాల్గొనాలని కోరారు. అనంతరం అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించి షిరిడి బయలుదేరారు. మండలవర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మాజీ అధ్యక్షుడు బస్వమల్లేశం, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, బిఆర్ఎస్ నాయకులు ఏల సుందర్, కుతాటి నర్సింహులు, జోగు సోమనర్సయ్య, ఆలకుంట్ల యాదగిరి, తీగలసత్తయ్య, తోటకురి కిష్టయ్య, బానోత్ రాజన్న, దేవనాయక్పొండుగుల సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# రైతు కూలీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

*నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



100 రోజులు ఉపాధిహామి పనులు పూర్తిచేసిన వ్యవసాయ కూలీలకే ఆర్థిక భరోసా కింద పన్నెండు వేల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారము పేదలకు పథకాలు అందించాలన్నారు. ఒకటి రెండు ఎకరాల లోపు ఉన్న సన్న చిన్నకారు రైతులకు జాబు కార్డు ఉన్న వారు అర్హులుగా చేసే కుట్ర ఉద్యమ నాయకుడు కేసిఆర్ చెప్పిన విధంగా వ్యవసాయానికి ఉపాధిహామి అనుసందానం చేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి వ్యవసాయ కూలీకి ఆంక్షలు లేకుండా ప్రతి ఏటా 12వేల ఆర్థిక సహాయం చేయాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఇప్పుడు వంద రోజులు ఉపాధి పని పూర్తి చేసిన ఉపాధి కూలికి మాత్రమే 12వేల ఆర్థిక సహాయం అందజేస్తామని ఆంక్షలు పెట్టడం మోసపూర్తిమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక గంట నుండి ఆ పైగా ఎంతో కొంత వ్యవసాయ భూమిని కలిగి సన్న చిన్న కారు రైతులే ఎక్కువగా ఉంటారు తమ భూమిలో పనిచేసుకొని మిగిలిన రోజులలో ఉపాధి పనులకు పోతూ జీవనం కొనసాగిస్తారు. ఇలాంటి క్రమంలో ఇట్టి కుటుంబం వంద రోజుల పని దినాలు ఎలా పూర్తి చేస్తారన్నారు. ఉపాధిహామి పనులు జరిగిన గడిచిన సంవత్సర కాలంలో ఏ గ్రామంలో పరిశీలించిన రెండు శాతంకు మించి వంద రోజులు పని దినాలు పూర్తి చేసిన కూలీలు లేరు ఇలాంటి ఆంక్షలు పెట్టి కొద్దో గొప్ప వ్యవసాయ భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఈ పథకానికి అర్హులని చేసే కుట్ర రేవంత్ ప్రభుత్వం చేస్తుందని, వ్యవసాయానికి ఉపాధిహామి పథకాన్ని అనుసంధానం చేసి ఉంటే ఆ రైతు తన సొంత భూమిలో పనిచేసుకున్న కూలి దినాలు పరిగణలోకి తీసుకునేది కావున వ్యవసాయినిక ఉపాధిహామి పథకాన్ని అనుసంధానం చేయాలి లేదా జాబు కార్డు కలిగిన ప్రతి వ్యవసాయ కూలికి సంవత్సరానికి 12వేల ఆర్థిక సాయం అందించాలని వరి పండించిన ప్రతి రైతుకు క్వింటాకు 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు సన్నాలు పండించిన వారికే బోనస్ అని చెప్పి రైంతంగాన్ని మోసం చేసిన విధంగానే వ్యవసాయ కూలీలను కూడా మోసం చేస్తుందన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్ఐ వీ.గోవర్ధన్**

*నల్లబెల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



మండల ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పోలీస్ శాఖకు సమాచారం అందించి తగు రక్షణ పొందాలని స్థానిక ఎస్ఐ వీ.గోవర్ధన్ మండల ప్రజలను కోరారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో పలు అంశాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల ప్రజలకు, ఆయా షాపుల యజమానులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలు వ్యక్తిగత సమాచారాన్ని ఇతర వ్యక్తులకు తెలియజేయకూడదని ఆయన కోరారు. మన వ్యక్తిగత సమాచారం వేరే వ్యక్తులకు తెలిసినట్లయితే సైబర్ నేరాలు జరిగే ప్రమాదం ఉందని ఆయన తెలియజేశారు. మండల కేంద్రంలోని ఆయా కూడలిలలో షాపుల యజమానులు ఏకమై సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే ప్రజారక్షణకు ఈ కెమెరాలు నిఘా నేత్రాలుగా ఉపయోపడి నేరాలు, దొంగతనాలు, జరగకుండా దోహదపడుతాయన్నారు. ద్విచక్ర వాహనాలు నెంబర్ ప్లేట్ లేకుండా, సంబంధిత రిజిస్ట్రేషన్ కాగితాలు లేకుండా నడిపినట్లయితే వారిపై చట్టరితాన్య చర్యలు తీసుకోబడుతాయని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వివిధ షాపుల ముందు విచ్చలవిడిగా వాహనాలు నిలుపకుండా క్రమపద్ధతిగా వాహనాలు నిలిపే విధంగా చూడాలని ఆయన షాపు యజమానులకు తెలియజేశారు. శాంతిభద్రతలతో పాటు చట్టపరమైన విషయాలపై పోలీస్‌శాఖకు మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్ఐ పవన్‌కుమార్, పోలీస్ సిబ్బంది, ఆయాషాపుల యజమానులు, మండల ప్రజలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి మండల సమాఖ్యలో మినీ క్రిస్మస్ వేడుకలు

*దుగ్గొండి, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

మండల కేంద్రం ప్రశాంతి మహిళా మండల సమాఖ్యలో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను ఏపీఎం రాజ్‌కుమార్ కట్ చేసి పలువురికి స్వీట్లను పంపిణి చేశారు. క్రిస్మస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మినీ క్రిస్మస్ వేడుకలను ఏపీఎం ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో డీఎంజి సంపత్, ఈసీ బాబు, అకౌంటెంట్ రంగు అరుణ, కంప్యూటర్ ఆపరేటర్ రంజిత్, వీవోఏలు రమాదేవి, శోభారాణి, సువర్ణ, సుజాత, లక్ష్మి, మమత, రజిత తదితరులు ఉన్నారు.

## సిఎం కప్ ఆటల పోటీల్లో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థికి సిల్వర్ మెడల్

*నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



ఆటల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని దాంతో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరు మాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు.లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్ పదవ తరగతి విద్యార్థి బి.సిద్దు వరంగల్లో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో డిస్కస్ త్రోలో సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడారు.ఈనెల 16 నుండి 21 వరకు రాష్ట్ర ప్రభుత్వం వరంగల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సిఎం కప్ ఆటల పోటీల్లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన బి.సిద్దును అభినందించారు.ఆటల్లో ప్రత్యక్ష శిక్షణ ఇచ్చిన పిఈటిలు భవాని చంద్, వినోద్, రవీందర్ రెడ్డి, గోపి, సుమలతలను ఈ సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాక జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కోగల శక్తి అలవడుతుందని విద్యార్థులకు తెలిపారు.చదువుతోపాటు ఆటల్లో కూడా ప్రవీణ్యం సంపాదించుకొని దేశం గర్వించదగ్గ ఉత్తమ పౌరులుగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి రియాజుద్దీన్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**-గుంటి వీర ప్రకాష్**

*నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని గుంటి వీర ప్రకాష్ అన్నారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలులో భాగంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక సర్వే జరపడం జరిగింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తారని 10 సంవత్సరాలు ఎదురు చూసిన ప్రజలకు నిరాశ మిగిలింది.తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి దశల వారీగా ఇందిర్మ ఇండ్లు నిర్మాణం చేపడుతుంది.అందుకుగాను ఎస్సీ ఎస్టీలకు 6 లక్షలు బీసీ మరియు ఇతరులకు 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వే అధికారిని గోట్టే భారతి, 24వ వార్డు ఇంచార్జ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అనుచిత పోస్టులు చేసిన ఇరువురిపై కేసు నమోదు

*దుగ్గొండి, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామంలో మన గ్రామం మన అభివృద్ధి, అనే టైటిల్‌తో వాట్సాప్ గ్రూపులో రెచ్చగొట్టే విధంగా పోస్టు చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు దుగ్గొండి సిఐ సాయిరమణ తెలిపారు. మంగళవారం బిక్కాజిపల్లికి చెందిన మేరుగు రాజు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌గా ఉన్నారు. ఆ గ్రూప్‌లో ఉన్న సభ్యులు మాచపత్రి ఈశ్వరయ్య ఈ నెల 8వ తేదిన అభ్యంతరకర పోస్టులు పెట్టడంతో పాటు గ్రామంలో పార్టీలను రెచ్చగొట్టే వాయిస్ మెసేజ్‌లు పోస్టు చేస్తూ గ్రామంలో శాంతిభద్రతలను బంగం కలిగిస్తూ గొడవలకు దారితీసేవిధంగా వ్యవహరించినందుకు గాను ఇతడిపై కేసు నమోదు చేసినట్లు సిఐ సాయిరమణ తెలిపారు. సోషల్‌మీడియా గ్రూప్ సభ్యులకు వాట్సాప్ గ్రూప్ సభ్యులకు రెచ్చగొట్టే విధంగా అవమాన పరుస్తూ గొడవలు చేయుటకు ఉద్దేశ పూర్వకంగా వాయిస్ మెసేజ్ పెట్టడంతో విచారణ జరిపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దుగ్గొండి సిఐ తెలిపారు. మెసేజ్ పెట్టిన సభ్యులను, గ్రూప్ అడ్మిన్‌పై దుగ్గొండి సిఐ విచారణ చేయగా నేరం నిరూపన కాగా మాచపత్రి ఈశ్వరయ్య రాజులను అరెస్టు చేసి రెండు సెల్‌ఫోన్లు సీజ్ చేసి స్వాధీన పర్చుకొని కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల రజతోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త*




మండలంలోని జల్లి గ్రామంలో పూర్వ విద్యార్థుల రజతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్‌లో 1999 నుండి 2000 చదువుకున్న విద్యార్థులు కలిసి చిన్ననాటి మిత్రులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే పాఠశాలలో చదివిన నాటి రాజులను స్మరించుకొని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.అనంతరం నాటి విద్యబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్ వీరయ్య చౌదరి, నిరంజన్, కుమార్, పరమేశ్వర్, సోమేశ్వర్, ధన్సింగ్ నరసింహారెడ్డి, సంజీవ కుమార్, విద్యార్థులు జ్ఞానేశ్వర్, వెంకటేశ్వర్లు, యాకయ్య, రవికుమార్, రామకృష్ణ, రాజేందర్, సతీష్, మల్లేశం, స్వామి, రాజ్ కుమార్, శ్రీను, స్వామి, రజాక్, వెంకన్న, గణేష్, మహేందర్, రవీందర్, మమత, సుజాత, నవత, భద్రమ్మ, యాకలక్షిమ్మ, రజిత, అనిత, శ్రీలత పాల్గొన్నారు.

## జయముఖిలో ఘనంగా ప్రిక్రిస్మస్ వేడుకలు

*చెన్నారావుపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

మండలంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఉత్సహంగా ప్రిక్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏసుక్రీస్తు జననం గురించి విద్యార్థులు నాటక ప్రదర్శన ద్వారా సభికులకి తెలియచేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రార్థనలు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.వాసుదేవమూర్తి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సర్వమానవాలికి శ్రేయస్కరం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

*గణపురం డిసెంబర్ 24 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు నమోదు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గణపురం మండలంలోని సీతారాంపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహా రైస్ ఇండస్ట్రీని పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మిల్లర్లను ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా రోజువారీ ఎప్పటికపుడు పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో పారదర్శకత కోసం ట్యాబ్ ఎంట్రీలను ప్రతిరోజు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాక్ చిట్స్ ప్రక్రియ పూర్తి చేయాలని, మిల్లర్లు ట్రాక్ చిట్స్ ప్రకారం మిల్లింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతుల సమస్యలు పరిష్కారానికి అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు నాణ్యత తదితర అంశాలపై అధికారులు సమన్వయంతో రైతులకు సత్వర పరిష్కారాలు అందించడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల తో అధికారుల సమన్వయంతో వేగవంతమైన చర్యలు చేపట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మిల్లింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించి, నమోదుల్లో ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు.

# జయశంకర్ వార్త

## అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి

### బిజెపి పార్టీ నుండి సభ్యత్వం రద్దు చేయాలి

### రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య

*టేకుమట్ల డిసెంబర్ 24 ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కరను పార్లమెంటులో అవహేళనగా చేస్తూ మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించి, బిజెపి పార్టీ నుంచి సభ్యత్వం రద్దు చేయాలని. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారం కేంద్రంలో హోంశాఖ మంత్రి పదవిలో ఉండి సిగ్గు లేకుండా ప్రపంచ మేధావి అయినా అంబేద్కర్ను అవహేళన చేస్తూ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ అంబేద్కర్ అని ఎన్నిసార్లు స్మరించుకుంటారు ఆ పేరుకు బదులు ఏదో ఒక హిందూ దేవుళ్లను స్మరిస్తే మీకు ఏడు జన్మల స్వర్గ ప్రాప్తి కలుగుతుందని హేళనగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక మేధాశక్తి, యావత్ భారత దేశ ప్రజలకు దేవుడని కొనియాడారు. అంబేద్కర్ను అవహేళన గా చేసిన మాటలను అమిత్ షా వెనక్కి తీసుకోవాలని పుల్ల మల్లయ్య మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నె యుగేంధర్, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు కోండ్ర సారయ్య, మచ్చ సర్వోత్తమ్, శాస్త్రాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం సమీపంలో రెండు బైకులు ఢీ

### ఒకరికి తీవ్ర గాయాలు

*గణపురం డిసెంబర్ 24 ప్రభాతవార్త*



మండలంలోని బుద్ధారం గ్రామంలో మంగళవారం ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో బుద్ధారం గ్రామానికి చెందిన నల్లబెల్లి సంపత్ రావు కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ములుగు నుండి గణపురం వైపు వెళుతున్న బైక్ అతివేగంతో వచ్చి ఎదురుగా ఉన్న బైక్ ను గుద్దడంతో సంపత్ రావు కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గ్రామస్థులు 108 కు సమాచారం ఇవ్వగా పైలట్ యం. డి రషీద్ పాషా ములుగు సివిల్ ఆస్పత్రికి తరలించారు.

## వలస కార్మికులను ఆదుకోవాలి

*మరిపెడ,డిసెంబర్24,ప్రభాతవార్త:*

రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న వలస కార్మికులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇచ్చి వారిని ఆదుకోవాలని వలస కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై సర్వే చేసి మాట్లాడుతూ కరోనా సమయంలో అనేకమంది కార్మికులు అనారోగ్యానికి గురై అవస్థలు పడ్డారన్నారు. యాంత్రికరణ వచ్చిన తర్వాత నిర్మాణ రంగంలో రోజురోజుకు పనిదినాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను ఆదుకుంటామని చెబుతున్నా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వలస కార్మికులను గుర్తించి వారికి ప్రత్యేక గుర్తింపు కార్డు అందజేసి వారిని ఆదుకోవాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, పటాన్‌పాషా, రాంబాబు, కాంతమ్మ, సునిత, రమాదేవి, లలిత, బాలాజి, చిట్టిబాబు, రామచంద్ర, విజయ తదితరులు పాల్గొన్నారు.



# వస్తువు కొనుగోలు రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి

## జిల్లా అదనపు అశోక్ కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



వినియోగదారులు వస్తువు కొనుగోలుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినియోగ దారుల అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వం డిజిటల్ విధానం మరియు వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయం అనే థీమ్ ను ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు దైనందిన జీవితంలో కొనుగోలు చేయు వస్తువులకు బాధ్యతగా బిల్లులు తీసుకుని భద్రపరచుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన వస్తువు పాడైతే నిర్ణీత సమయంలో వినియోగదారుల హక్కుల ఫోరంలో ఫిర్యాదు చేసి జరిగిన నష్టానికి తగిన పరిహారం పొందడానికి అవకాశం ఉందని అన్నారు. మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు దగ్గర నుండి నిత్యావసర వస్తువులు, బట్టలు, ఆన్లైన్ లో కొనుగోలు చేసిన వస్తువులల్లో వినియోగదారుడు మోసపోయినట్లు కానీ నాణ్యత లేనపుడు కానీ వినియోగదారులు బిల్లుతో పిర్యాదు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల తప్పనిసరి బిల్లులను భద్రపరచుకోవాలని సూచించారు. వస్తువు తూకపు సమయంలో వినియోగదారులు నిశితంగా పరిశీలించాలని తెలిపారు. తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజలకు వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం వినియగదారుల హక్కులు, భాధ్యతలు, న్యాయ సహాయం, చట్టాలు తదితర అంశాలతో కూడిన కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డిసిఐసి ఇంచార్జి అధికారి మల్లయ్య, డిఆర్డీఓ నరేష్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్, రైస్ మిల్లర్స్, గ్యాస్, చౌక ధరల దుకణాల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ గా మహేందర్

*భూపాలపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



భూపాలపల్లి అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ గా బల్ల మహేందర్ నియామకం అయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న బల్ల మహేందర్ ను సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కు అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ గా మంగళవారం నియామకం అయ్యారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

## టీఎస్ జిహెచ్ ఎంఎ రాష్ట్ర కార్యవర్గంలో ఇద్దరికి చోటు

*భూపాలపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త*





టీఎస్ జిహెచ్ ఎంఎ రాష్ట్ర కార్యవర్గంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరికీ అవకాశం కల్పించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా రేగొండ మండలం జగ్గయ్యపేట ప్రధానోపాధ్యాయులు ఒంటేరు చంద్రశేఖర్, మహాదేవపూర్ మండలం సూరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకం పురుషోత్తం రెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకం అయ్యారు. వారి నియామకం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మండల రవీందర్ రెడ్డి హర్షం ప్రకటించారు.

# రైతు దేశానికి వెన్నుముక

**-కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు**
**-మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతా**
**-రైతులకు మార్కెట్‌లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం**
**-త్వరలో మార్కెట్‌లో సద్దిమూట క్యాంటిన్ ప్రారంభం**
**-వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్**



మహబూబాబాద్,డిసెంబర్24,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు రాజులాగా జీవిస్తున్నారని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ అన్నారు. మంగళవారం వార్త విలేఖరితో వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులకు నేరుగా వారి ఖతాల్లోకి నగదు జమ అయ్యేలా చేశారన్నారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్ సహకారంతో మహబూబాబాద్ మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతానన్నారు. జిల్లా నలు మూలల నుండి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. దూర ప్రాంతాల నుండి మార్కెట్‌కు వచ్చే రైతుల సౌకర్యార్థం మార్కెట్‌లో త్వరలో రూ.5లకే భోజనం సద్దిమూట పేరుతో క్యాంటిన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మార్కెట్‌లో గత కొన్నెండ్ల క్రితం నిర్మించిన భవనాలు పూర్తిగా శిథిలావస్తకు చేరడంతో ఈ సమస్యను ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ దృష్టికి తీసుకెళ్లి నూతన భవనాలు నిర్మించేలా కృషిచేస్తానన్నారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు విశ్రాంత గదులు శిథిలావస్థకు చేరుకోవడంతో మరామత్తు పనులు చేయిస్తామన్నారు. రైతులు మద్య దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా మార్కెట్‌కు ధాన్యాన్ని, పంట సురుకును తీసుకొచ్చి మద్ధతు ధర పొందాలని సూచించారు. అంతేగాకుండా కాంటా అయిన గంటల్లోనే నగదు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ అభివృద్ధికి నోచుకోలేదని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని మండిపడ్డారు. నేను స్వయంగా రైతు కుటుంబం నుండి వచ్చానని రైతుల బాధలు తెలుసని అన్నారు. సీజన్ కావడంతో వరిధాన్యం మార్కెట్‌కు అధికంగా వస్తున్నందున మార్కెట్‌లో సరైన షెడ్డులు లేకపోవడంవలన అకాల వర్షం సంభవిస్తే రైతులకు అందుబాటులో టార్పలిన్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మార్కెట్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆహర్నిశలు కృషిచేస్తున్నాని తెలిపారు. మార్కెట్‌లో రైతులకు సమస్య తలెత్తుతే నేరుగా తన వద్దకు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని రైతులను కోరారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్24,ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఎవరు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ జిల్లాపార్టీ జాయింట్ సెక్రటరీ సూరనేని రాము అన్నారు. మంగళవారం స్థానిక భగత్‌సింగ్ కాలనీలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇంటి సర్వేలో వారు పాల్గొని మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేలా కృషిచేస్తానన్నారు. ఆయన వెంట వెంకన్న, శ్రీను, సురేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి**

మహబూబాబాద్,డిసెంబర్24,ప్రభాతవార్త:



వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వినియోగదారుల చట్టం 24డిసెంబర్1986లో అమల్లోకి వచ్చిందని వినియోగదారుల ప్రయోజనాలు పరిరక్షించడానికి వినియోగదారుల ఫోరం చక్కగా పనిచేస్తుందన్నారు. వినియోగదారులు ఆహార పదార్థాలు, నగలు, మరి ఏ ఇతర వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ధర, నాణ్యతా ప్రమాణాలు తెలుసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే సత్వరమే వినియోగదారుల ఫోరంలో అర్జిలు దాఖలు చేసి నష్టపరిహారం పొందాలన్నారు. అలాగే ప్రజలతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో కూడా చట్టాలపై చైతన్యం కల్పించాలని అన్నారు. ఆహార తనిఖీల్లో శాఖాధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలన్నారు. వినియోగదారుల సంఘాల సూచనలు, సలహాలు తప్పక పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిసిఎస్ఓ ప్రేమ్‌కుమార్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కృష్ణవేణి, వివిధ సంఘాల అధ్యక్షులు సుధాకర్, జాని, విజయ్‌కుమార్, శ్రీనివాస్, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణి

**-ఫౌండేషన్‌కు అభినందనలు తెలిపిన ఎస్పి**

బయ్యారం,డిసెంబర్24,ప్రభాతవార్త:



బయ్యారం చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన కుట్టు మిషన్లను ఆదివాసి మహిళలకు జైనూర్ మండల కేంద్రంలో మంగళవారం ఎస్పి డివి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి ప్రజల అభివృద్ధికి పోలీస్‌శాఖ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే కుట్టుమిషన్ల ట్రైనింగ్ పూర్తిచేసుకొని మిషన్ల కోసం ఎదురుచూస్తున్న మహిళలు ఎస్పి రామారావును కలసి సమస్యను తెలుపగా వారు నా దృష్టికి తీసుకెళ్లగా చేతన ఫౌండేషన్ సహకారంతో 35కుట్టుమిషన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి హాస్టల్, స్కూళ్లలో యూనిఫామ్స్ కుట్టే విధంగా వీరికి జీవనోపాధి కలిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చేతన ఫౌండేషన్ వైస్ ప్రసిడెంట్ వెంకటేశ్వర్లును అభినందించారు.

## అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు

బయ్యారం,డిసెంబర్24,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని గాంధీసెంటర్‌లో పంచాయతీ సెక్రటరీ శ్రీధర్‌తో కలసి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పంపిణి జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. సర్వేకు వచ్చే అధికారులకు పూర్తి వివరాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల శ్రీనివాస్, పొతుగంటి సుమన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ సంఘీభావం

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్24,ప్రభాతవార్త:

సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తు నిరవదిక సమ్మెకు మంగళవారం ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరాటం న్యాయమైందని వారిని రెగ్యులర్ చేసే వరకు వారికి అండగా తాము ఉంటామన్నారు. అవసరమైతే సబ్బండ జాతి సమగ్ర శిక్ష ఉద్యోగుల హక్కుల సాధనలో పాల్గొనేలా చూస్తామన్నారు. గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామిని నిలబెట్టుకొని వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఆదివాసి టీచర్స్ నాయకులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.




## మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

కురవి,డిసెంబర్24,ప్రభాతవార్త:

మనువాదుల దాడి నుండి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన అంబేద్కర్ లాంటి మహనీయున్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అవమానించడం దేశంలోని కోట్లాదిమంది దళిత గిరిజనులను అవమానించినట్లే అన్నారు. వెంటనే అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న సిపిఐ 99ఏళ్ల ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, రామ్మూర్తి, సారయ్య, ఉప్పలయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్,డిసెంబర్12,ప్రభాతవార్త:

క్రైస్తవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 2వ వార్డు జమాండ్లపల్లిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడానికి ఎల్లప్పుడు సిద్దంగా ఉంటానన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే శక్తిని ప్రభుత్వం అందించేలా ప్రార్థించాలని ఎమ్మెల్యే కోరారు. క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులందరు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిట్టోజు పాపాచారి, సుదర్శన్, రవీంద్రచారి, కాంగ్రెస్ నాయకులు, క్రైస్తవ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు

**కరుణామయుడు,**
**దయామయుడే ఏసుక్రీస్తు**
**దైవ కుమారుడు,పాపుల**
**రక్షకుడే ఏసుక్రీస్తు**
**పశువుల పాకలో జన్మించిన**
**ఆయనే క్రీస్తు పూర్వం,**
**క్రీస్తు శకానికి నాంది**
**ఏసుక్రీస్తు జననం సర్వలోక రక్షణం**

నెల్లికుదురు,డిసెంబర్ 24, ప్రభాతవార్త




ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని,ఎంతో పవిత్రంగా భావిస్తారు.జీసస్ జన్మించి రెండువేల పైచిలుకు సంవత్సరాలుగా కరుణామయుడుగా, దయామయుడుగా క్రైస్తవులతో ఆరాధనలను అందకుంటున్నారు.క్రీస్తు జన్మించే కాలం నాటికి రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంతమంది జనాభ ఉన్నారో లెక్కించారు.సులభంగా లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవ్వరిగ్రామాలకు వారు వెళ్ళి డిసెంబర్ 25లోగా చేరుకోవాలని ఆజ్ఞాపిస్తాడు.అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరితో జోసఫ్‌కు పెండ్లి కుదురుతుంది.ఒక రోజున మేరికి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కన్పించి 'ఓ మేరీ ! నీవు దైవానుగ్రహం పొందావు.కన్యగా గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు..అంతే కాదు నీకు పుట్టె బిడ్డకు ఏసు అని పేరుపెట్టాలని అతడు దేవుని కుమారుడు అని తెలియచేస్తుంది.



దేవదూత చెప్పిన విధంగానే మేరీ గర్భం దాల్చింది.ఈ విషయం తెలిసిన జోసఫ్ ఆమెను వివాహం చేసుకో రాదని నిర్ణయించు కుంటాడు. ఐతే అదేరోజు రాత్రి కలలో దేవదూత కనపడి 'మేరీని నీవు విడిచిపెట్టోద్దు, ఆమే భగవంతుని వరంతో గర్బవతి అయింది.ఆమేకు పుట్టె కుమారుడు దేవుని కుమారుడు.తనను నమ్మిన ప్రజలందరిని వాళ్ళ పాపాల నుండి రక్షిస్తాడు' అని పలికింది.జోసఫ్ దైవాజ్ఞను అనుసరించి మేరీని ప్రేమతో ఆదరించారు.ఇక రాజాజ్ఞ ప్రకారం జోసఫ్,మేరీలు తమ స్వగ్రామమైన బెత్లేహామ్‌కు బయలుదేరుతారు. అయితే వారక్కడికి చేరుకునే సరికి ఉండటానికి వసతి దొరుకలేదు.చివరకు ఓసత్రం యజమాని తన పశువుల పాకలో ఆశ్రయం కల్పించాడు.అక్కడే సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తుకు మేరీమాత జన్మనించింది.ఆరాత్రి ఆ ఊరిపక్క పొలాల్లో కొంతమంది తమ గొర్రె మందలకు కాపల కాస్తున్నారు.ఆ సమయంలో ఆకాశం నుండి ఒక దేవదూత వారి ముందుకు దిగి వచ్చాడు.ఆ దూత చుట్టూ వెలుగులు ప్రసరించడంతో గొర్రెల కాపర్లు భయపడ్డారు.' మీరు భయపడకుడి ఒక సంతోకరమైన వార్తను తెలియచేయడానికి ఇక్కడకు వచ్చాను..ఈ రోజు బెత్తెహామ్‌లోని ఓ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు.ఆయనే మీ ప్రభువు..ఒక పసికందు గుడ్డల్లో చుట్టి,పశువుల తొట్టిలో ఆమ్మ పొత్తిల్లలో పడుకొని ఉంటాడని,ఇవే మీకు అనవాళ్ళని,అతడే..అతడే సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు అని చెప్పారు. గొర్రెల కాపరులతో ఈ విషయం గురించి చెపుతుండగానే అ ప్రాంతమంతా ఆకాశం నుంచి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది.అలా అక్కడకు చేరుకున్న దేవదూతలు దేవుని స్తుతిస్తూ గీతాలు పాడి మాయమయ్యారు. గొర్రెల కాపరులు హుటాహుటినా దేవదూత చెప్పిన పశువుల పాకను చేరుకున్నారు.అక్కడ పశువుల తొట్టిలో పడుకుని ఉన్న శిశువుతోపాటు మేరీ,జోసఫ్‌లను చూశారు.దేవదూత తమకు చెప్పిన విషయాన్ని వారు అందరికి తెలియచేశారు.అలా రెండువేల పైచిలుకు సంవత్సరాల కిందట డిసెంబర్ 24న అర్ధరాత్రి 12గంటల తరువాత జీసస్ జన్మించాడు.అందుకే డిసెంబర్ 25న ఏసుక్రీస్తు జన్మిధినంను పురస్కరించుకి ప్రతియేట క్రిస్మస్ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు అనందంగా జరుపుకుంటారు.

**సర్వమతాల సమ్మేళనే భారతదేశం :**
**మహాబాద్ శాశసభ్యులు డా.మురళినాయక్**

సర్వమతాల సమ్మేళనే భారతదేశమని,ఎవ్వరికి నచ్చిన మతాన్ని వారు స్వీకరించడంతోపాటు మతాలకు సంబంధించిన దేవుల్లను నమ్ముకుని,తమతమ భక్తి భవాన్ని వెల్లడించుకోవడం జరుగుతుందని స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇంటీరియల్ బాప్తిస్టు చర్చిలో మండల ఫాస్టర్ల ఫెలోషిఫ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై క్రిస్మస్‌కేక్‌ను కట్‌చేసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనగా, మండల ఫాస్టర్ల ఫెలోషిఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. తహాశీల్దార్ కోడిచింతల రాజు,ఎంపిడిఓ బాలరాజులతోపాటు సీనియర్ పాస్టర్ రాజేంద్రకుమార్,మండల ఫాస్టర్ల ఫెలోషిఫ్ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిలిపివేత

నెల్లికుదురు,డిసెంబర్ 24, ప్రభాతవార్త



నెల్లికుదురు పిఏసిఎస్ పరిధిలోని రామన్నగూడెం గ్రామ వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరిధాన్యంను పూర్తిస్దాయిలో కొనుగోలు చేసినందున మంగళవారం నుండి నిలిపివేసినట్లు జిల్లా సహాకార సొసైటీ ఆడిటర్ అనంద్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....రామన్నగూడెం గ్రామ కొనుగోలు కేంద్రంలో 253మంది రైతుల నుండి 26991 భస్తాలను కొనుగోలు చేయడంతోపాటు,మిల్లులకు తరలింపుతో రైతులకు ఒక్క కిలోకూడ కట్ కాకుండా మద్దతు ధరతొపాటు బొనస్‌కై,ట్యాబ్ ఎంట్రీ,ట్రక్ చిట్‌ల నమోదు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయడానికి సహాకరించిన డిసిఓ, డిసిఎస్ఓ, డిఎంలతోపాటు కేంద్రం నిర్వాహాకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు కేంద్రం ట్యాబ్ ఎంట్రీ సడాల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పుతో రైతుల్లో ఆందోళన

చిన్నగూడూరు,డిసెంబర్24,ప్రభాతవార్త

వాతావరణంలో మార్పు చొటుచేసుకొని మంగళవారం ఉదయం నుండి మబ్బులు ఉండగా సాయంత్రం వేళ చిరుజల్లులు రావడంతో సిసిఐ కేంద్రంలో ధాన్యం పొసిన రైతుల్లో ఆందోళన వ్యక్తం వ్యక్తమవుతుంది. రైతులు తమ ధాన్యం కాంటాలు కాకపోవడంతో రాశుల కుప్పలకు పరదాలు కప్పుకున్నారు. మరికొంత మంది రైతుల ధాన్యం కాంటాలు అయ్యాక కూడా బస్తాలను తరలించలేదని రైతులు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతన్నలు పడుతున్న బాధలను చూసి త్వరితగతిన ధాన్యాన్ని మిల్లర్లకు చేరవేయాలని కోరుతున్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డా.మురళినాయక్

ఇనుగుర్తి,డిసెంబర్ 24, ప్రభాతవార్త




అన్ని మతాలను సమానంగా చూసే దేశం భారత దేశమని స్ధానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.మండల కేంద్రంలోనిన నెక్కొండ రోడ్డువద్ద పరమగురు క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని,క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..బిఅర్ అంబేద్కర్ రాజ్యాంగంలో లౌకిక ప్రజాస్వామ్య దేశంగా పొందుపర్చి అన్ని మతాలకు సమాన హక్కులు కల్పించడం ద్వార అందరం కలిసి ప్రపంచానికి ఐఖ్యత చాటిచెప్తున్నామని కొనియాడారు. డిటి ఆకుల రవి,ఏఓ భూక్య మహేందర్,గ్రామపాస్టర్ సోలేటి వీరాచారి,సిఎచ్ ఉపేందర్,మండల పాస్టర్ సంఘం అద్యక్షులు మోహాన్‌రెడ్డి,ఇజ్రాయిల్,మండల పార్టీ అద్యక్షులు సతీష్,జిల్లా నాయకులు అశోక్,మార్కెట్ డైరెక్టర్ రాము, కట్టయ్య, బాబురావు, సతీష్, యాకాంతం, బి శ్రీనివాస్, మహేందర్, శివాజీ,శ్రీనివాస్‌రెడ్డి,వీరన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గడ్డివాము దగ్దానికి తప్పిన ముప్పు

ఇనుగుర్తి,డిసెంబర్ 24, ప్రభాతవార్త



ఊరిమద్యలో ఉన్న వరిగడ్డివాము దహానమైన సంఘటన మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన బాదిత రైతు మద్దికుంట్ల యాకయ్య తెలిపిన వివరాల ప్రకారం తనకు ఊరిమద్యలో ఉండబడిన 8ఎకరాల వరిపోలంలో 6వందల మోపులు కట్టి,ఇంటి వద్ద వాము పేర్చి ఉంచగా మంగళవారం నిప్పంటుకుంది,స్దానికులు పోలీసులకు ,ఫైర్ఇంజన్‌కు ఇచ్చిన సమాచారం మేరకు వారు మంటలను అదుపుచేయడంతో గడ్డివాముకు పెనుప్రమాధం తప్పినట్లైయిందని తెలిపారు. కాగ తనకు అనుమానం ఉన్న వ్యక్తిపై పోలీస్‌స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మాదారి మాకివ్వండని తహాశీల్దార్‌కు వినతి

ఇనుగుర్తి,డిసెంబర్ 24, ప్రభాతవార్త



గత 60సంవత్సరాలుగా తమతమ పోలాలు,చెలుకలకు పోవడానికి రైతులు వినియోగించుకుంటున్న దారి నేడు బంద్ చేయడంతో తహాశీల్దార్‌కు వినతి పత్రం అందచేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.బాదిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బింగి యాకయ్యకు వారి తండ్రి ద్వార సంక్రమించిన భూమికి పక్కనే ఉన్న ఎర్రబల్లి శ్రీనివాస్‌రావు చెకలమీదుగా దారి ఉండేదని,గతంలో వరుద కాలువ పక్కనుండి దారి ఉండగా,ఇప్పుడు దారి లేదని మా మీద పోలీసులు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని,నిజాం నిజాలు పరిశీలించి గతంలో మాదిరిగానే మాదారి మాకు ఇప్పించి న్యాయం చేయాలని అర్ఐ నర్సింహారావుకు ఎస్సై రమేష్‌బాబుకు మంగళవారం బాదితులు వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో బైరు శ్రీనివాస్,కొయ్యేడి యాకాంతం,దేవరాజ్,ఓడపెల్లి సందీఫ్,ఉడుత సోమయ్య,మాదాటి శంకర్,బైరు శ్రీరాములు,బైరు యాదగిరి,బింగి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు స్టడీ మెటీరియల్ పంపిణీ

చిన్నగూడూరు,డిసెంబర్24,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని కేజీబీవి బాలికల విద్యాలయంలో పదొవ తరగతి విద్యార్థులకు దాతల నుండి సేకరించిన స్టడీ మెటీరియల్‌ను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.రవీందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాదించడానికి విద్యార్థులు నాలుగు అంశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. చాప్టర్ వైజ్‌గా టెస్ట్‌లు వ్రాయాలన్నారు. లిటిల్ టీచర్, లిటిల్ లీడర్ భావనను సమర్ధవంతంగా పాఠశాలలో నిర్వహించాలని, ప్రతి ఉపాద్యాయుడు అంశాల వారిగా విద్యార్థులను దత్తత తీసుకోని ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా చూడాలన్నారు. దాతలు అందించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అధిక మార్కులు సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిజిఈ మందుల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం తరలింపులో అధికారుల నిర్లక్ష్యం సరికాదు

*కొత్తగూడ డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నుండి సకాలంలో తరలించడంలో అధికారుల నిర్లక్ష్యం సరికాదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కొత్తగూడ మండలంలోని గుండం తిమ్మాపురం లో అఖిలభారత యునైటెడ్ రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్) కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. కంగాల పాపయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడ మండలంలో ధాన్యాన్ని తరలించడానికి సంచుల కొరత తీవ్రంగా ఉందని లారీలు సరిగా రావడం లేదని సుదూర ప్రాంతాలకు తరలించాల్సి రావటం రైతులకు తీవ్ర ఆవేదనను కలిగిస్తుందని అన్నారు. వర్షపు చిరుజల్లులు దట్టమైన మేఘాలతో కల్లాల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులు చేతిలో పెట్టుకొని కలవర పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మూలంగా సంచుల కొరత లో జాప్యం చాలా ఉందని అన్నారు. మరోవైపు తిరిగి నాట్లు వేయటం కోసం రైతులు పడుతున్న రని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద శాశ్వత నిర్మాణాలు చేపట్టి రైతు పంటకు నిలువకు వర్షాల నుండి తుఫానుల నుండి కాపాడుకునేందుకు నిర్మాణాలు చేపట్టాలని చేస్తున్న డిమాండ్ ను ప్రభుత్వం పెడచెవున పెడుతుందని విమర్శించారు. నిన్న, నేడు మారిన వాతావరణ పరిస్థితుల



నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం ధాన్యాన్ని తరలించాలని లేదంటే బాధిత రైతాంగంతో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అఖిలభారత సమైక్య రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పూణెం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వారి సమస్యల పట్ల సానుకూలంగా ఉండాలని రైతుల సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యేందుకు దృష్టి పెట్టాలని అన్నారు. రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో సంచుల కొరత ఉండటం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం ని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ..అఖిల భారత యునైటెడ్ రైతు సంఘం జిల్లా నాయకులు ఈక బిక్షం ముద్రబోయిన కొమ్మలు, మండల ఆకుతోట రామ్మూర్తి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ నాయకులు ఈరెల్లి మల్లేష్ పాల్గొన్నారు.

# మా తాత విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై పెట్టాలి

## దొడ్డి కొమురయ్య మనుమడు చంద్రం

*గూడూరు, డిసెంబర్ 24. ప్రభాతవార్త*

తెలంగాణా సాయుధపోరాట తొలి అమరుడైన తమ తాత దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ఆయన మనుమడు దొడ్డి చంద్రం కోరారు. గూడూరులో కురుమసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కురుమ సంఘం నాయకులు ఆయనను ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. గతంలో పాలకులు దొడ్డి కొమురయ్య చరిత్రను బయటకు రాకుండా తొక్కిపెట్టారని, ఇప్పుడు మంచి గుర్తిం పునిస్తున్నారని చంద్రం అన్నారు. కురుమ సంఘాలు గ్రామగ్రామన ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసి అందరికి ఆయన పోరాట చరిత్ర తెలిసే విధంగా చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో నిర్మించిన కురుమ భవన్‌కు



దొడ్డి కొమురయ్య కురుమ భవన్‌గా ప్రభుత్వం నామకరణం చేయడం ఆయన వారసులుగా తమకెంతో గర్వకారణంగా ఉందని, అదే క్రమంలో ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తే తమ కుటుంబం మరింత ఆనందిస్తుందన్నారు. ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తమ కుటుంబం నుండి ముగ్గురు అమరులయ్యారని, దొడ్డి కొమురయ్యతో పాటు మరో తాత దొడ్డి మల్లయ్య, పెదనాన్న యాదగిరిలు జాతి కోసం వీరమరణం పొందారని అన్నారు. కురుమ జాతికి సమస్యలొస్తే దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తితో పోరా డాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కురుమ జాతి నుండి నిలబడి కలబడి గెలవాలని కోరారు. వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలనే ప్రతిపాదనను ప్రభుత్వం ఆచరణలోకి తెచ్చి జాతికి అంకితం చేయాలని చంద్రం కోరారు. అనంతరం ఆయనను నిర్వాహకులు శాలువాతో సన్మానించి మెమెంటో అందజేసారు.

## క్రిస్మస్ ప్రేమ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

*గూడూరు/కేసముద్రం, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

క్రిస్మస్ పర్వ దినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రేమ విందు కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం గూడూరు, కేసముద్రం మండలాల్లో నిర్వహించిన వేడుకల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో, కేసముద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో క్రైస్తవ సోదరులతో నిర్వహించిన సమావేశాల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేసారు. వారందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందన్నారు. సమాజంలో చెడును నిర్మూలించడంలో తమ వంతుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గూడూరులో జరిగిన కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత, వ్యవసాయాధికారి మాలిక్, మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ



మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, పలువురు పాస్టర్లు పాల్గొనగా కేసముద్రం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సిఐ సర్వయ్య, తహసిల్దార్ దామోదర్, ఎస్ఐ మురళీధర్‌రాజు, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, రావుల మురళి, బండారి వెంకన్న, ఎపిఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు.

## కొమ్మాలును అభినందించిన ఎమ్మెల్యే

*గూడూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో కోతుల బెడద నివారణకు స్వచ్ఛందంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ వార్డు సభ్యుడు వాంకుడోతు కొమ్మాలునాయక్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అభినందించారు. గూడూరులో మంగళవారం నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆ వేదిక వద్దనే కొమ్మాలునాయక్‌ను శాలువాతో సన్మానించారు. గూడూరు గ్రామపంచాయతి పరిధిలో విపరీతంగా ఉన్న కోతుల బెడద నివారణ ధృష్ట్యా కొమ్మాలు గత నెల రోజులుగా తన స్వంత డబ్బు వెచ్చించి కోతులను పట్టిస్తున్నాడు. ఇప్పటివరకు దాదాపు 19 వందల కోతులు పట్టించి రూ.8 లక్షల వరకు ఖర్చు చేసినట్లు కొమ్మాలు తెలపగా ఎమ్మెల్యే ఆయనను అభినందించారు. ప్రజా సమస్యల పట్ల స్పందించడం హర్షణీయమన్నారు






## వన ప్రేమి జన్మదిన వేడుకలో రోగులకు పాలు,పండ్లు, బ్రేడ్ పంపిణి

*కొత్తగూడ డిసెంబర్ 24 ప్రభాత వార్త :*



వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య డిసెంబర్ 24 న వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మంగళవారం తన పుట్టినరోజు ను పురస్కరించుకొని మండల కేంద్రంలో పి యచ్ సి రోగులకు పాలు, పండ్లు, బ్రేడ్ లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ సమాజం లోని చాలా మంది నిరుపేద బీదవారు అనారోగ్య సమస్యలతో మెరుగైన వైద్యం కొరకు ప్రభుత్య దవాఖానాకు వస్తూ ఉంటారు. అలాంటి రోగులకు పాలు పండ్లు బ్రేడ్ లను అందించివారి మధ్యలో నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఇలా ప్రతి ఒక్కరు సామజిక స్పృహను కల్గి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి యచ్ సి డాక్టర్స్ మరియు స్టాఫ్ నర్సులు సుమతి, మమత, పద్మ, సంపత్, ఆంజనేయులు అలాగే మండల విద్యాశాఖాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ మరియు ఆర్ యం పి చాగంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల బకాయి డిఆర్‌లను చెల్లించాలి

*గూడూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే బకాయి డిఆర్‌లను మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌వి ప్రసాద్, కార్యదర్శి టి రాములు డిమాండ్ చేసారు. పెన్షనర్స్‌డే సందర్భంగా గూడూరులోని విశ్రాంత ఉద్యోగుల సంఘం యూనిట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పిఆర్‌సి అమలు చేయడంలో ప్రభుత్వ కాలయాపనను విడనాడాలన్నారు. ఇప్పటి వరకు విశ్రాంత ఉద్యోగులకు 4 డిఆర్‌లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. పెన్షనర్స్‌కు ఇహెచ్‌ఎస్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. హక్కుల సాధన కొరకు విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వంతో పోరాడాలన్నారు. గూడూరు ఎస్టీఓ, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి రఫి మాట్లాడుతూ పెన్షనర్లు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకాలంలో లైఫ్ సర్టిఫికెట్లు అందజేసి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా యూనిట్ పరిధిలోని సీనియర్ విశ్రాంత ఉద్యోగులతో పాటు అతిథులను శాలువాలతో సన్మానించారు. తొలుత పెన్షన్ పోరాట యోధుడు నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన మండలానికి చెందిన పెన్షనర్లు శివరాత్రి సాయిలు, ఎస్‌కె ఫాతిమాల ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సంఘం గూడూరు యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు రావుల సత్యనారాయణ, ఎర్రబెల్లి ప్రభాకర్‌రావు, అసోసియేటెడ్ అధ్యక్షుడు కొమాండ్ల చంద్రారెడ్డి, కార్యదర్శులు కృష్ణారెడ్డి, వరమ్మ, రమ, ఎల్లయ్య, కోషాధికారి జక్కోజు జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు పొడుగు కృష్ణమూర్తి, ఇసిమెంబర్ వి వెంకటేశ్వరచారిలతో పాటు చెన్నబోయిన ఉప్పలయ్య, దోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజలో పాల్గొనడం సంతోషకరం

**స్వామివారి చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలి**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



మహాదేవపూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త

అయ్యప్ప పడిపూజలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కోరుకున్నట్లు ప్రకటించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ పూర్ మండలకేంద్రం లో నిర్వహించిన అయ్యప్ప స్వామీ వారి మహా పడి పూజ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. అయ్యప్పస్వామి మహాపడి పూజ వైభవంగా జరిగింది. స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి భక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సరస్వతి నది పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు

**రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రివర్యులు శ్రీధర్ బాబు**



కాటారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన శై వపుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి కొలువుదీరిన కాళేశ్వరం లో మహాశివరాత్రి, సరస్వతి నది పుష్కరాల నిర్వహణకు కార్యాచరణతో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం మహాదేవపూర్ లో రూ.36 లకల వ్యయంతో శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి అర్చిగేట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. మే 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సరస్వతి నది పుష్కరాలకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్ , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రానున్నట్లు తెలిపారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఈ ప్రాంత ప్రాతినిధ్య మంత్రి శాసన సభ్యుడిగా దేవాదాయ శాఖ అన్ని వసతులు ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీధర్ బాబు వివరించారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లో గోదావరి నది, ప్రాణహిత నదులు కలిసే సంగమ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఈ ప్రాంత ప్రాతినిధ్య మంత్రి శాసన సభ్యుడిగా దేవాదాయ శాఖ అన్ని వసతులు ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీధర్ బాబు వివరించారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లో గోదావరి నది, ప్రాణహిత నదులు కలిసే సంగమ తీరంలో అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించడంతో పుష్కరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణిబాయి, నాయకులు గుడాల శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి ఏ. మారుతి, సూపర్డెంట్ బుర్రి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పక్కగా సమాచారం సేకరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్,డిసెంబర్24,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో క్షేత్రస్థాయిలో పక్కగా సమాచారం సేకరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకున్న వారి సర్వే ఇంటింటికి వెళ్లి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తున్న వివరాలు సంబందిత డాక్యుమెంట్లను సేకరించి నమోదు చేయాలన్నారు. ఈ సర్వేను ప్రభుత్వం సూచించిన గడువులోగా పూర్తిచేయాలని, సర్వే చేసే సర్వేయర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. మున్సిపాలిటిల్లో కూడా సర్వే త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సర్వే అనంతరం శాతం ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు సూపర్ చెక్‌చేయాలని, సర్వేలో పేరు, ఫొటో తదితర వివరాలు సరిగా ఉన్నాయా లేదా చెక్‌చేసిన తర్వాత ప్రభుత్వానికి నివేదికలు పంపించాలన్నారు. ఇందిరమ్మ కమిటీ పంచాయతీ సెక్రటరీలు గడువులోగా సర్వే పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, హౌజింగ్ డిఈ రాజయ్య, మున్సిపల్ కమిషనర్లు రవీందర్, వెంకటస్వామి, నరేష్‌రెడ్డి, సూపరింటెండెంట్ నారాయణమూర్తి, ఎంపిడివోలు, ఎంపివోలు, సురేష్ పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొని మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ అలాగే ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పేదవారికి, అవసరంలో ఉన్నవారి జీవితంలో శాంటాక్లాస్‌లాగా వెలుగులు నింపాలన్నారు. ప్రతీ ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని, అందరూ అంకితభావంతో పనిచేస్తున్నారని, ఇలాగే ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేస్తూ తమ జీవితాల్లో శాంటాక్లాస్‌ల వెలుగొందుతూ ముందుకు వెళ్లాలన్నారు. అదే విధంగా క్రిస్మస్ అంటేనే స్టార్స్ అని, అందరూ ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జీవితంలో ఆరోగ్యంబాగుంటేనే స్టార్స్ లాగా ప్రకాశిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కేకును కట్‌చేసి సంబరాలు జరిపారు. ఈకార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, ఇతర జిల్లా అధికారులు, పాస్టర్లు, సిస్టర్స్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సి అండ్ ఎండి బలరాంకు మరో ఏడాది పదవీకాలం పెంపు

భూపాలపల్లి, డిసెంబర్ 24, ప్రభాత వార్త



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రస్తుతం ఫుల్ చార్జ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఎం బలరామును మరో ఏడాది పాటు పదవిలో కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి సంస్థలో చేసిన సేవలు చూపిన ప్రతిభ కనబరచిన పురోగతి దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం మరో ఏడాది పాటు పదవిలో కొనసాగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

## క్రీస్తు పర్వదినం పరమ పవిత్రం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లిజయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని, జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## వినియోగదారులు మంచి చెడు వ్యత్యాసం కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతీ వస్తువుపట్ల మంచి చెడు అనే వ్యత్యాసం కలిగి ఉండి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులోగల మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవ ముఖ్య ఉద్దేశం డిజిటల్ విధానం, వర్చువల్ ద్వారా వినియోగదారులకు సత్వరన్యాయం జరుగుతుందన్నారు. వినియోగదారులకు హక్కులు ఉన్నాయని, వాటి గురించి అవగాహన పెంచుకోవాలని, అదేవిధంగా కొనుగోలుచేసి ఉపయోగించే ప్రతివస్తువు పట్ల జాగ్రత్త వహించాలని, వినియోగదారులు పొందేసేవల పట్ల బాగా ఆలోచించి ఎంపిక చేసుకునే నిర్ణయం, తీసుకునే హక్కు ఉండాలని, ఏది మంచి.. ఏది చెడు.. అనేవ్యత్యాసం కలిగి ఉండాలన్నారు. అలాగే వినియోగదారుల కోర్టులు న్యాయంతోపాటు భరోసాను కల్పిస్తాయని తెలిపారు. అంతకుముందు వినియోగదారుల చైర్మన్ సాధిక్ అలీ, సభ్యులు నవీన్ శర్మ, విద్యార్థులు వినియోగదారుల హక్కులపై ప్రసంగించి అవగాహన కల్పించారు. డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హాతీరామ్, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ ఖాన్, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, డీటీసీఎస్‌లు శ్రీనివాస్, దేవా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలు సీజ్.

శాయంపేట, డిసెంబర్24, (ప్రభాతవార్త):
అక్రమ మట్టిని తరలిస్తున్న 3ట్రాక్టర్లు,1జెసిబి ని సీజ్ చేసి నలుగురు డ్రైవర్లు, మరొకరు బూర్గుల రాజకుమార్ పై కేసు నమోదు చేసామని ఎస్సై జక్కుల పరం'పేష్ తెలిపారు. ఎస్సై తెలి పిన వివరాల ప్రకారం శాయంపేట మండల కేంద్రంలో అక్రమ మట్టిని తీస్తున్నారని నమ్మదగిన సమాచార మేరకు అక్కడికి చేరుకోని ట్రాక్టర్ డ్రైవర్లని, జేసీ డ్రైవర్ ని విచారించగా శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన బూర్గుల రాజకుమార్ మమ్మల్ని రమ్మన్నాడని, చెరువులో మట్టిని తీసి నేను చెప్పిన వారికే మట్టి పోయాలని చెప్పాడని ట్రాక్టర్ డ్రైవర్లు, జెసిబి డ్రైవర్ చెప్పారని తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లు



దైనంపెల్లి రాజు, నాగుల గాని నాగరాజు, దైనంపల్లి విజయ్ తో పాటు జెసిబి అసిస్ కుమార్ పై వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు

# బొయిని సంపత్ ను పరామర్శించిన

## మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్24



ఇటీవల కాలంలో వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన బొయిని సంపత్ ముదిరాజ్ కు హనుమకొండ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో గుండె కు స్టంట్ వేయించుకోవడం జరిగింది. ఈ విషయాన్ని మెపా లీనిశితి ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, వరంగల్ జిల్లా మెపా ఉపాధ్యక్షులు కొమ్ము ప్రభాకర్ ముదిరాజ్ గారి ద్వారా తెలుసుకుని మంగళవారం నాడు హాస్పిటల్ కి వెళ్లి రోగి భోయిని సంపత్ ముదిరాజ్ ను పరామర్శించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము ప్రభాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ సంపత్ ముదిరాజ్ కుటుంబానికి మెపా సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమములో మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము ప్రభాకర్, బోయిని కుమార్, లీనిశితి మండల అధ్యక్షులు సోడెపు శ్రీనివాస్, మెప మండల ప్రధాన కార్యదర్శి కనుకట్ల సతీష్,సుధాకర్ లతో పాటు కుటుంబ సభ్యులు రాధిక,మంజుల ఉన్నారు.

# ఖబర్దార్ అమిత్ షా మాఫీ మాంగో అమిత్ షా వేలేరు

డిసెంబర్ 24 ప్రభాతవార్త

వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలు మన రాజ్యాంగాన్ని ప్రశంసిస్తుంటే అమిత్ షా రాజ్యాంగ నిర్మాతను అవమానించడం చాలా దుశ్చర్య అమిత్ షా వెంటనే బర్తే ఆఫ్ చేయాలని పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. సందర్భంగా మీడియాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మొదట్నుంచి బిజెపి ప్రభుత్వం మతతత్వాన్ని ప్రేరేపిస్తూ కాంగ్రెస్ పార్టీపై విషం చింపుతుంది గతంలో కాంగ్రెస్ గాంధీ కుటుంబం పై ఉచిత వాక్యాలు చేసిన తీరు పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత



అంబేద్కర్ పై అమిత్ షా మాట్లాడిన తీరుపై ఇప్పటివరకు బిజెపి ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దురదృష్టకరం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర మంత్రిమండలి నుంచి తొలగించాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు జుర్రు సంపత్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగుల రణధీర్ రెడ్డి, కల శంకర్ కనకం రాజయ్య, సెల్ మండల అధ్యక్షుడు జోడుముంతల సంపత్, దండ చంద్రారెడ్డి అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# హోం మంత్రి అమిత్ షా ను భర్తరాఫ్ చేయాలి

హసన్ పర్తి, డిసెంబర్ 24, ప్రభాతవార్త.



వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కేంద్రం కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగా ఈరోజు 66 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను పార్లమెంటు నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో 66 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్లు జన్ను రవీందర్ , బొస్కుల శ్రీనివాస్, ఏ. వెంకటస్వామి ఎస్ఎస్సి జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, సాయిని రామరాజు, శీలం రమేష్, మేకల ఆనంద్ ,బిగులు సురేష్, వల్లాల గంగాధర్, ఎన్టీఆర్ మొగిలి పాపిశెట్టి సాంబయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సై జక్కుల పరమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

శాయంపేట, డిసెంబర్ 24,(ప్రభాతవార్త:



శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ ను పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజె రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ దైనంపల్లి సుమన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి ఎస్సై ని కలిసి శాలువాతో సత్కరించారు.

# నవోదయ హైస్కూల్లో క్రిస్టిమస్ వేడుక

శాయంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



: శాయంపేట మండలం కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మామిడి వృద్ధి కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధి మాట్లాడుతూ క్రిస్మస్ అంటే యేసుక్రీస్తు జన్మదినాన్ని స్మరించుకోవడమని అన్నారు. ఈ వేడుకలో విద్యార్థులు నృత్యాలు, పాటలు వంటి సాంస్కృతిక చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ శివ కుమార్, రాజేందర్, వెంకట్, సందీప్, ప్రసూన, జ్యోత్స్న, విద్యా, సౌమ్య, జయ, మోనిక, సోనీ, సంధ్య, స్వాతి, మాధవిలు ఉన్నారు.

# దేవుని ఉనికిని గుర్తుచేసే పండుగ క్రిస్మస్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 (ప్రభాతవార్త) :

"దేవుని ఉనికిని గుర్తు చేసే పండుగ క్రిస్మస్" అని కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్‌కట్ల అన్నారు. విశ్వవిద్యాలయ విశ్రాంత ఉద్యోగుల అధ్వర్యంలో పరిపాలనభవనంలో దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, వసతిగృహాల సంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్‌కుమార్ సమక్షంలో క్రిస్మస్‌కేకు కట్ చేశారు. ఉద్యోగులు నూతన ఉత్తేజంతో ముందుకు పోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు ఎస్.గిడియన్, మహమ్మద్ అమీన్, ఎ.నరసింహమూర్తి, సహాయ రిజిస్ట్రార్ ప్రణయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ వర్సిటీ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 (ప్రభాతవార్త) :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఎస్సీ(బిజెడ్‌సి) ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎన్. రాకేష్ ఈనెల 27నుండి 31వ తేదీ వరకు చెన్నైలోని సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించే కోకో పోటీలకు కాకతీయ యూనివర్సిటీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో విద్యతోపాటు క్రీడలను కూడా అధికంగా ప్రోత్సహిస్తున్నామని ఆమె తెలిపారు. ఆర్ట్స్ కళాశాల నుండి విద్యార్థులు అనేక క్రీడల్లో మంచిగా రాణిస్తున్నారని ఇప్పటివరకు అనేక బహుమతులు పొందినట్లు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ విద్యార్థిని అభినందించారు.



# ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ సదస్సుకు డా.శ్రీధర్‌కుమార్ లోధ్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 (ప్రభాతవార్త) :

ప్రతిష్ఠాపకమైన ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 107వ సదస్సు హర్యానా రాష్ట్రంలోని కురు క్షేత్ర యూనివర్సిటీలో ఈనెల 27,28 ,29వ తేదీన జరుగుతుంది. ఈ సదస్సుకు కేయూలోని అర్థశాస్త్రవిభాగము యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఇన్చార్జి హెడ్ డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోధ్ " సోషియో అండ్ డెమోగ్రాఫిక్ ఫీచర్స్ ఆఫ్ ది పాపులేషన్ ఏస్టడీ ఇన్ తెలంగాణ"అనే అంశంపైన పరిశోధనపత్రాన్ని సమర్పించనున్నారు. డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోధ్ గత 15సంవత్సరాలుగా కాకతీయ యూనివర్సిటీలో విద్యా బోధన చేస్తూ పలుజాతీయ అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని పత్రసమర్పణ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్ అభినందనలు తెలియజేశారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపిన ఏడుగురికి జరిమానా.

శాయంపేట, డిసెంబర్,24, (ప్రభాతవార్త):

శాయంపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులలో పట్టుబడ్డ పుట్ట సాయిచరణ్, సయ్యద్ జహంగీర్, పంగ శివప్రసాద్,దానబోయిన రాజు,గజ్జి ఐలయ్య ఇమ్మడిశెట్టి రాజేందర్, మహమ్మద్ సుల్తాన్ ఏడుగురు వ్యక్తులను పరకాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచి 7 వేల 50 రూపాయల జరిమానా విధించినట్లు శాయంపేట ఎస్సై పరమేష్ తెలిపారు.

# తప్పిపోయిన మతిస్థిమితం లేని మహిళ

డిసెంబర్ 24 ప్రభాతవార్త బాలసముద్రం :

మతిస్థిమితం లేని మహిళ తప్పిపోయినదని ఆమె తమ్ముడు గుంటి వృద్ధి హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్లగా వరంగల్ రంగసాయ పేటకు చెందిన చెరుకుపల్లి శోభన, భర్త రవి వయస్సు 35 సంవత్సరాలు గల మహిళ 22 డిసెంబర్ ఆదివారం రోజున పద్మ కాలనీ గుండం దగ్గరికి బయటకు వంటలకు తన కుటుంబ సభ్యులతో వచ్చి ఇక్కడ నుండి ఆమె తప్పిపోయినదని తమ్ముడు ఇంటి వృద్ధి, తండ్రి మల్లేశ్వర్ రంగంపేట వరంగల్ గారు ఈరోజు 24 మంగళవారం హనుమకొండ పిఎస్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై కిషోర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.